సంపుటం 11 సంచిక 345 100983 స్థాపితం 1925 రిజిష్టరు నంబరు 45

గోలకొండపత్రిక

27—12—1958 హైదరాబాద్ శనివారం సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ. 4 పేజీలు 7 నయాపైసలు

నేడే బొంబాయికి ఒకే పి.సి.సి. ఏర్పాటు

అలగాన్, డిసెంబరు 26. ఇక్కడికి 20 మైళ్ళ దూరంలోగల ఖైరండల్‌లో జరిగే బొంబాయి రాష్ట్రంలోని అరు పి. సి. సి ల సంయుక్త సమావేశంలో రేపు లీనీకరణ జరుగుతుంది. పూరంగాబాద్‌నుండి రేపు యిక్కడికి రానున్న కేంద్ర హోం మంత్రి శ్రీ పంత్ ఆసమావేశానికి అధ్యక్షతవహిస్తారు శ్రీ ఎస్ కె. పాటిల్ శ్రీ వై.బి. చ్యవన్, శ్రీ ఖండూభాయి దేశాయ్ ప్రభృతి నాయకులంతా హాజరవుతారు. రేపు విలీనంకాబోయే అరు ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలపేర్లు: మహారాష్ట్ర, గుజరాత్, విదర్భ, బొంబాయి, మరాట్వాడా, నాగపూర్,

స్త్రీ, పురుషుల అన్ని రకాల వస్త్రములపై
3 1/8 శాతం నుంచి 20 శాతం వరకు క్యాష్ కమిషన్
గొప్ప డిస్కౌంటు అమ్మకం
ప్రతి కరీదుదారునికి పైవిధంగా క్యాష్ కమిషన్ దొరుకును
ఆర్. ఆర్. గోపాల్
పత్థర్‌గట్టి, హైదరాబాద్. (A. P.)
Phone: 4854.

అర్హత ఏమాత్రంలేని విద్యార్థులకు వివిధ కళాశాలలలో సీట్లు

కొన్ని రాష్ట్రప్రభుత్వాల జోక్యంవలన యివ్వబడుతున్నందుకు శ్రీ దేశముఖ్ తీవ్రవిమర్శ

అన్ని జాతీయ పక్షాలవారితో కూడిన "జాతీయప్రభుత్వ" నిర్మాణం

భారతీయ జన సంఘ అధ్యక్షుని సూచన

కాంగ్రెస్ ప్రభుత్వాలు తమంతతాము రద్దు కావాలని ప్రతిపాదన

తెనాలి, డిసెంబర్ 26

"భారత దేశానికి విశ్వాస పాత్రంగా ఉండే అన్ని జాతీయ పక్షాలనుండి నిపుణులను తీసుకొని ఒక "జాతీయ ప్రభుత్వాన్ని" భారత దేశంలో ఏర్పాటు చేసినప్పుడే యీనాటి క్లిష్టసమస్యలన్నింటినీ విజయవంతంగా ఎదుర్కోడానికి అవకాశంఉంటుంది. అటువంటి జాతీయ ప్రభుత్వం ఏర్పడితే భారతీయ జనసంఘం హృదయపూర్వకంగా బలపరుస్తుంది" అని భారతీయ జనసంఘ అధ్యక్షుడు శ్రీ దేవీప్రసాద్ ఘోష్ అన్నారు.

భారతీయ జనసంఘ 7 వ వార్షిక సమావేశం యీ సాయంత్రం ఇక్కడ ప్రారంభమైంది.

ఈసమావేశంలో అధ్యక్షోపన్యాసమిస్తూ శ్రీ దేవీప్రసాద ఘోష్ స్వయముగా కాంగ్రెసు ప్రభుత్వాలు రద్దు కావాలని సూచించారు.

భారతదేశంపరిసరాల్లోఉన్న అన్ని దేశాల్లోనూ పాటమరించిన నైనికాయంతృత్వాల వాతావరణాన్ని గురించి శ్రీ ఘోష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సంఘటనలను గూర్చి ఇండియా గుణపాఠం నేర్వాలనీ అటువంటి సంఘటనలు ఇండియాలో జరుగవులేఅని గుండెపైచేయి చేసుకొని ఉండడం శ్రీ నెహ్రూకు పనికిరాదనీ శ్రీ ఘోష్ అన్నారు- మనకూ మన పరిసర దేశాలకూ గల శేడాఏమిటి? ఆ సంఘటనలు మనకు మాత్రం ఎందుకు సంప్రాప్తించరాదు? ప్రజాస్వామ్యాన్ని భగ్నపరుచుకున్న మన పొరుగు రాజ్యాలకన్న భౌతికముగా మన పరిస్థితులు ఏమాత్రము వేరుగా ఉన్నాయి? అని శ్రీ దేవీప్రసాద్ ఘోష్ ప్రశ్నించి బేషరతుగా వదలి ప్రజలపట్ల ప్రభుత్వం తన విధానాన్ని సంస్కరించుకొని ప్రవర్తించాలన్నారు.

తమ ఆర్థిక విధానం

భారతీయ జనసంఘం రైతుస్వామ్యానికి అనుకూలమేనని శ్రీ ఘోష్ ప్రకటించారు. దున్నేవానికే భూమి హక్కుండాలనీ ఫలసాయం రైతుకే చెందాలనీ కూలీలకు సముచిత వేతనం లభించాలనీ జనసంఘం కోరుతున్నది. ద్రవ్యోల్బణాన్ని నిరోధించాలి. ధరల్ని యుద్ధాత్పూర్వ స్థాయికి తేవడం అవసరం. రైతుల కౌలురేట్లు తగ్గించాలికూడా. ఇదే భారతీయ జనసంఘం లోక జ్ఞానం వినియోగించి నిర్దిష్టంగా ప్రకటిస్తున్న ఆర్థిక విధానం అని ఆయన ఉద్ఘాటించారు.

సోషలిజానికి ప్రాతికూల్యం

తాను సోషలిజానికి వ్యతిరేకినని శ్రీ దేవీప్రసాద్ ఘోష్ అన్నారు సోషలిజం స్థాపించబడిన ప్రతిదేశంలోనూ స్వాతంత్ర్యం నశిస్తున్నది. భావప్రకటనా స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యం. సమావేశ స్వాతంత్ర్యం వంటి వన్నీ ఏర్పడే జాసిస రాజ్యాన్ని ఏమి చేసుకోవాలి అని ఆయన అన్నారు.

పారిశ్రామిక రంగం

భారతీయ జన సంఘం వాణిజ్య పారిశ్రామిక రంగాల్లో స్వతంత్రపెట్టుబడులను ప్రోత్సహిస్తుందని శ్రీ ఘోష్ తెలిపారు. ప్రభుత్వమే పారిశ్రామిక రంగంలోకి దిగరాదనీ పారిశ్రామికులు ప్రజల్ని అన్యాయంగా అక్రమముగా దోచుకోకుండా ప్రభుత్వం జాగ్రత్తపడుతూ పర్యవేక్షిస్తూ ఉండాలనీ ఆయనన్నారు- కాని కొన్ని భారీ ప్రధానమూల పరిశ్రమల్ని మాత్రం ప్రభుత్వం చేపట్టవచ్చునని శ్రీ ఘోష్ భావించారు- మిగిలిన పారిశ్రామిక రంగమంతా ప్రయివేటు పెట్టుబడిదారులకు అప్పగిస్తేనే నిరుద్యోగ సమస్య తీరగలదని ఆయన ప్రతిపాదించారు-

బొంబాయి రాష్ట్ర సమస్య

బొంబాయి రాష్ట్ర నిర్మాణాన్ని అయన ఒకదయ్యపువిల్లతోపోల్చారు. భాషారాష్ట్ర సిద్ధాంతానికిది విరుద్ధమనీ యీబొంబాయిసమస్యా సక్రమ పరిష్కారానికి ఆటంకంగా నిలుస్తున్న హేతువులేమిటో అవగతంకావడంలేదనీ శ్రీఘోష్ అన్నారు.

అధికార భాష

శ్రీఘోష్ అధికార భాషా సమస్యను ప్రస్తావించి దక్షిణ దేశంలో కొంత కలవరానికి కారకమౌతున్నట్లు తెలుస్తున్నదని ఇలాంటి కలవరం తూర్పు భారతదేశంలోను బెంగాల్‌లోనుకూడా ఉందనీ ప్రస్తుతం ఏర్పాటయివున్న సంయుక్త పార్లమెంటరీ కమిటీ అంగీకారయోగ్యమైన ఒకపద్ధతిని నిర్దిష్టపరచగలదని ఆశిస్తున్నాననీ తెలిపారు—ప్రస్తుత ఏర్పాటు తాత్కాలికమేకాబట్టి అధికార భాషా సమస్యపై ఉద్యమాన్ని ఆవేశంతో నిర్వహించవలసిన అవసరంలేదని ఆయన భావించారు- ఉత్తరాదివారు దక్షిణాదివారిని అక్రమించడంలేదనీ ముఖ్యంగా సంస్కృతీరంగంలో దక్షిణాదివారే ఉత్తరాదివారిని ఆక్రమించినట్లవుతున్నదనీ యీ భావావేశం వెర్రితలలువేసి రామాయణం వంటి ప్రాచీన కావ్యాన్ని కూడా తగులపెట్టేపరకూ వచ్చిందనీ కానీ ఈనాడు ఆధునిక చికిత్స, మందులఖర్చు తగ్గాలని ఆయనన్నారు రెండు లోపాలు ఆందోళనను కలిగిస్తున్నవన్నారు, అందొకటి ఒక పట్టణంలో డాక్టర్లు ఎక్కువమందిఉన్నా- వైద్య సౌకర్యాలు ఎక్కువగాఉన్నా, స్వల్పమైన రోగాలకు కూడా ఎక్కువరేట్లు వసూలుచేయడం, ఆధునిక వైద్యంలో యిటీవల వస్తున్న మందులన్నీ ఎక్కువ ఖరీదైనవిగా ఉండటం.

ఈసమస్యను పరిశీలించి కొద్దిమందికి గాక అధిక సంఖ్యక ప్రజలకువైద్య చికిత్స లభించేటట్లు చేయాలని ఆయన కోరారు. కేవలం నగరాలు, పట్టణాల లోనేగాక దేశమంతటా మంచివైద్య సౌకర్యాల్ని కలిగించాలని ఆయనన్నారు.

ప్రాచీన, ఆధునిక వైద్యవిధానాల మధ్య వివాదం తలెత్తినదనీ, అయితే ఒకరినొకరు సానుభూతితో అర్థంచేసుకోవాలనీ శ్రీ కర్మార్కర్ అన్నారు.

కుటుంబనియంత్రణకు వైద్యులు కృషిచేయాలి

కేంద్రారోగ్యమంత్రి శ్రీ కర్మార్కర్ విజ్ఞప్తి

కటక్, డిసెంబరు 26

కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ నేడిక్కడ 35 వ అఖిలభారత వైద్యమహాసభలో ప్రసంగిస్తూ ప్రజలు కుటుంబ నియంత్రణను అమలుజరపడానికి వైద్యులు సాధ్యమైనంత కృషిజరపాలన్నారు.

కుటుంబ నియంత్రణదినోత్సవాన్ని భారత వైద్యసంఘం నిర్వహించాలని శ్రీ కర్మార్కర్ సూచించారు. జిల్లా మేజిస్ట్రేట్లుతదితరులఅధ్యక్షతలో జరిగే కుటుంబ నియంత్రణ సమావేశాలకంటె వైద్యులు ఏర్పాటుచేసే అట్టి సమావేశాలు సత్ఫలితాల నిస్తాయన్నారు.

కుటుంబ నియంత్రణ విషయమై ప్రభుత్వానికి వైద్యుల పూర్తి సహాయ సహకారాలు అవసరమనిఆయనన్నారు

శీలాన్ని శంకించి భార్యహత్య

తనకు 10 మంది ప్రియులున్నారని ఆమె చెప్పిందట

హైదరాబాద్, డిసెం 26

సయ్యద్ అహ్మద్ అనే మోటార్ డ్రైవర్ తనభార్య మహ్మదీబేగం (22) శీలాన్ని శంకించి గత రాత్రి ఆమె తలితండ్రుల యింటకత్తితో పొడిచిహత్యచేశాడనిచెప్పబడుతున్నది.

సయద్ అహ్మద్ యిటీవల బొంబాయి వెళ్ళి డ్రైవరుగా బ్రతుకుతున్నాడు. అతని భార్యకు బొంబాయిలో ఉండటం యిష్టంలేక యిక్కడే ఉంటున్నది. కొద్దిరోజులక్రితం సయద్ అహ్మద్ హైదరాబాద్‌కు తిరిగి వచ్చాడు. గతరాత్రి భార్యను ఒక గదిలోకి తీసుకొని వెళ్ళి ఎంతమంది ప్రియులతో గడుపుతున్నావని అడిగాడట. పది పది హేను మంది ఉండవచ్చునని ఆమె అన్నదట, దానితో కోపోద్రిక్తుడై అతడు కత్తితీసి అనేక సార్లు పొడిచి చంపివేశాడట. వెంటనే పోలీసులువచ్చి అతనిని అరెస్టుచేసి కత్తిని స్వాధీన పరుచుకొన్నారు. ఇంకా దర్యాప్తు సాగుతున్నది.

(ఎ.ఎన్ ఎస్.)

ప్రస్తుత జపాన్ జనాభా

దాదాపు 9 న్నర కోట్లని ప్రకటన

టోకియో, డిసెంబర్ 26

ఈ సంవత్సరం అక్టోబరు 1 నాటికి తేల్చిన లెక్కల ప్రకారం జపాన్ జనాభా 9 కోట్ల 20 లక్షలని జపాన్ ప్రధాని కార్యాలయం నుండి నేడు ప్రకటింపబడింది. వీరిలో 4 కోట్ల 52 లక్షల 30 వేల మంది పురుషులు, 4 కోట్ల 67 లక్షల 80 వేల మంది స్త్రీలు ఉన్నారు. అంటే ప్రతి చదరపు కిలోమీటర్‌కు 249మంది నివసిస్తున్నారన్న మాట.

ఈ జనాభా 1945 జనాభాకన్న 19850000 ఎక్కువ అని లెక్కకట్టారు. ప్రస్తుతజనాభా గత యేడాది కన్న 9 లక్షల 20 వేలు అధికమట.

ఎంతచేసినా భారతజాతీయ జీవితంతో పెనవేసుకొనిపోయి ఆసేత శీతాచలం వేళ్ళుదన్నుకున్ననాటి ప్రాచీనభారతాన్ని యీనాడు మనం మార్చలేము కదా అని శ్రీదేవీప్రసాద్ ఘోష్ తన అధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు-

చిత్రహింసకు పేరు మోగిననాగిరెడ్డి అరెస్టు

పెద్దపల్లి సంఘటనపై ఆతని అనుచరుల బందీకూడా

హైదరాబాద్, డిసెం 26

కదిరి తాలూకా పెద్దపల్లి గ్రామంలో నవంబరు 14 నుండి పరారీలో ఉన్న నాగిరెడ్డి మరి పదకొండుగురు గల ముఠా చివరకు పోలీసులకు దొరికి పోయారు. వీరు శ్రీ లింగయ్య చెట్టి అను నాతనిని ఘోరంగా హింస చేసిన కేసులో ముద్దాయిలు.

1948 నుండి శ్రీ లింగయ్యచెట్టికి నాగిరెడ్డికి మధ్య భూమి తగాదాలున్నాయట-

నవంబరు 18న శ్రీ చెట్టి పెద్దపల్లి వెళ్ళి డబ్బు వసూలు చేస్తున్నట్లు నాగిరెడ్డికితెలిసి తన ముఠా వారినివంపి కాపువేశాడు. మరునాడు ఉదయం శ్రీ చెట్టి వీరినుండి తప్పించుకొని పారిపోతుంటే అనుచరులు వెన్నంటి పట్టుకొని నాగిరెడ్డి వద్దకు లాగుకొనివచ్చారు. ఇక అక్కడ ఆతనిని నాగిరెడ్డి చిత్రవధ చేయించాడు. మొదట రాళ్లతోను కర్రలతోను బాదించాడు. పిన్నులు, ముళ్లు వంటికి గ్రుచ్చాడు. అప్పటికీ కనికరిక శ్రీ చెట్టికళ్ళల్లో సూదులు గ్రుచ్చాడుకూడా అల్లాంటి ఘోర నిస్సహాయ పరిస్థితిలో చెట్టిని విడిచిపెట్టి అందరూ పరారయ్యారు.

అంతేకాక శ్రీ చెట్టి తండ్రిని పిలిపించి నాగిరెడ్డి మూడు వేలకు పోనోటు వ్రాసి ఇమ్మన్నాడు. పరైవాకేసుపెడితే యీ ప్రోనోటును వాడుకోవచ్చునని ఆతడుద్దేశించాడు.

ఈ సంఘటననుగూర్చి గ్రామకరణంగాని గ్రామస్థులెవరూగాని పోలీసులకు తెలుప సాహసించలేక పోయారు.

"హమారా ఇద్దాం" ఎడిటర్‌కు జరిమానా

మతవిద్వేషాల్ని రెచ్చగొట్టే వ్యాసాన్ని ప్రచురించినందుకు

హైదరాబాద్, డిసెం 26

1957 నవంబర్ 22వ తేదీ "హమారా ఇద్దాం" ఉర్దూ దిన పత్రికలో "పోలీసుచర్య వలన నష్టపడినవారు" అనే మత విద్వేషాల్ని రేకెత్తించే వ్యాసాన్ని ప్రచురించినందుకు ఆ పత్రిక సంపాదకుడు ఇస్మాయిల్ జలీకు ప్రథమనగర మేజిస్ట్రేట్ శ్రీ రాయ్ మోహన్‌లాల్ రు. 200 జరిమానా లేక రెండు మాసాల ఖైదు శిక్ష విధించారు.

కుటుంబ నియంత్రణ వారోత్సవం

1959 జనవరి 4 నుండి యిక్కడ ప్రారంభం కాబోయే కుటుంబ నియంత్రణ వారోత్సవాల సందర్భంలో కుటుంబ నియంత్రణ సంఘానికి హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ స్థాయీసంఘం రు 800 మంజూరి చేసింది. ఆంధ్ర సాంస్కృతిక ఉత్సవాలకు రు. 500 మంజూరు చేసింది. 176 గంటలపాటు సైకిల్ ప్రొక్కి రికార్డు స్థాపించిన అఫ్సర్ ఖాన్‌కు రు. 1000 వర్సను బహూకరించడానికి నిర్ణయించినది.

తెలుగులిపి సంస్కరణ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నియమించిన తెలుగులిపి సంస్కరణ కమిటీకి డిసెంబర్ 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు బొగ్గుల కుంటలోని ఆంధ్ర సారస్వత పరిషత్తు కార్యాలయంలో శాసనమండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు ప్రారంభోత్సవం చేస్తారు.

సిమెంట్ ధర తగ్గింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 26

జనవరి 1 నుండి టన్ను సిమెంట్ ధర రు. 11.82 గా నిర్ణయించబడింది. ఇది ప్రస్తుత ధరకు 25 నయాపైసలు తక్కువ.

కొండపై రాయిదొర్లి ముగ్గురి దుర్మరణం

బొంబాయి, డిసెం 26

ఒక కొండపైనుండి పెద్ద రాయి దొర్లి క్రిందపడటం వలన యిక్కడికి 7 మైళ్ళ దూరంలోగల వాడలాలో నేటి మధ్యాహ్నం ముగ్గురు చనిపోయారు, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు ఆ కొండక్రింద వీరు మరో 100 మందితో క్రవ్యకం పనులలో నిమగ్నమై ఉండగా యీ ప్రమాదం సంభవించినది.

సోషలిస్టు వర్గాల ఐక్యత

ప్రతిపాదనను ఉపసంహరించుకొన్నానని లోహియా

హైదరాబాద్, డిసెం 26

సోషలిస్టు నాయకుడు రామ మనోహర లోహియా నేడొక ప్రకటనలో ప్రజా సోషలిస్టు- సోషలిస్టు పార్టీల లీనీకరణకు సంవత్సరం క్రితం చేసిన ప్రతిపాదనను ఉపసంహరించుకొన్నానంటూ ఒక ప్రకటన చేశాడు.

ఈ దేశంలో సిద్ధాంతానికి సోషలిజం ఉండాలన్నాడు. సోషలిస్టుపార్టీ విప్లవాత్మకమైన రాజకీయ విధానాన్ని వీడిపోదన్నాడు.

జ్యూరీ విధానాన్ని రద్దుచేయరాదు

న్యాయవాదులు రాజకీయాలలో దిగాలని శ్రీ కోకాసుబ్బారావు

మంగుళూరు, డిసెంబరు 26

సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు నేడిక్కడ మైసూరు రాష్ట్ర న్యాయవాదుల రెండురోజుల సమావేశాన్ని ప్రారంభిస్తూ పెద్దనేరాలకుజ్యూరీ విధానాన్ని నిలిపివుంచాలని సూచించారు. అట్టి ఉపయుక్తమైన సంస్థను తేలిగ్గా రద్దు చేయరాదన్నారు. విచారణలో పాక్షికత్వం లేకుండా జ్యూరీ రక్షణనుకల్గిస్తుందన్నారు. ప్రజాస్వామ్యవ్యవస్థలో యీవిధానాన్ని రద్దుచేయాలనుకోవడం విచారకరమన్నారు.

బార్‌లోని ప్రముఖ సభ్యులు రాజకీయాలలో ప్రవేశించి శాసనసభలకు ఎన్నికై అధికార పదవుల్ని స్వీకరించాలనీ అప్పుడే బార్ గౌరవాన్ని నిలపడానికి వారు వాస్తవిక సహాయాన్ని చేయగలరనీ ఆయనన్నారు.

కొన్ని రాష్ట్రాలలో కోర్టుఫీజు చాలా ఎక్కువగా ఉండటంవలన కేసుకు చాలా ఖర్చవుతున్నదనిఆయనన్నారు. అఖిలభారత బార్ కౌన్సిల్ ఏర్పాటును సమర్థించారు.

నాగపూర్‌లో ఐదు రాష్ట్రాల మండల సంఘాల అధ్యక్షుల సమావేశం

హైదరాబాద్, డిసెం 26

నాగపూర్‌లో కాంగ్రెసు మహాసభలు పూర్తిఅయిన వెంటనే జనవరి 11 న ఆంధ్ర, మైసూరు, మధ్యప్రదేశ్ రాజస్థాన్, బొంబాయి రాష్ట్రాల్లోని మండల కాంగ్రెసు కమిటీల అధ్యక్షుల సమావేశం జరుగుతుంది. దీనికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు-ఎన్- ఢేబర్ హాజరవుతారు-

కాంగ్రెసు మహాసభలకు హాజరయ్యే మండల అధ్యక్షులు ప్రదేశ్ కమిటీ అధ్యక్షుడు లేదా ప్రధాన కార్యదర్శినుండి గుర్తింపు పత్రం పొందాలని పి- సి- సి. అధ్యక్షుడు నేడొక ప్రకటనలో తెలిపారు.

చెయిన్ లేని సైకిల్‌తో 24 గంటల నిర్విరామ సైక్లింగ్

హైదరాబాదు, డిసెం 26

బ్రహ్మచారి ధర్మవీర్ అను నొక యువకుడు చెయిన్ లేని సైకిలును దిగకుండా 24 గంటలసేపు తొక్కాడు. ఘటకేశ్వర్ గురుకుల్ వద్ద జరిగిన యీ ఫీటును పలువురు దర్శించి అభినందించారు.

బొంబాయి - మైసూరు సరిహద్దు సమస్య

పెద్ద మార్పులేవీ కూడవని మైసూరు పి. సి. సి. భావం

హుబ్లి, డిసెం 26

మైసూరు - బొంబాయిసరిహద్దులో పెద్ద మార్పుల్ని చేయరాదని మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నేడు పేర్కొన్నది. అయితే ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ఆమోదంతో స్వల్పమైన సరిహద్దు మార్పులు జరగవచ్చునని కార్యవర్గం అభిప్రాయపడింది.

ఈ తీర్మానం నేడు ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో ప్రతిపాదించబడింది. మహారాష్ట్ర ఏకీకరణ సమితి ఆందోళనపట్ల తీర్మానంలో ఆందోళన వ్యక్తపరచబడింది.

ఆ తీర్మానాన్ని సర్వసభ్య సమావేశం నేడు ఏకగ్రీవంగా ఆమోదించినది. పెద్ద పెద్ద సరిహద్దు సమస్యల్ని తిరుగ తోడరాదని చాలమందిసభ్యులు పేర్కొన్నారు.

దానివలన ప్రమాదకరమైన ఫలితాలు కల్గునని హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 26

ఇంజనీరింగ్ కళాశాలలు, సాంకేతిక సంస్థలలోనికి విద్యార్థుల్ని చేర్చుకోవడంలో జోక్యం కలిగించుకొనే కొన్ని రాష్ట్ర ప్రభుత్వాల తత్వాన్ని విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమీషన్ అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ నేడు తీవ్రంగా విమర్శించారు, దాని వలన ప్రమాదకరమైన ఫలితాలు సంభవించగలవన్నారు.

నేడిక్కడ చెలి కమ్యూనికేషన్ ఇంజనీర్లసంస్థ ఐదవ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ప్రారంభిస్తున్న శ్రీ దేశ్‌ముఖ్ మెరిట్ తక్కువవున్న విద్యార్థులు రాజకీయ ఒత్తిడి ఫలితంగా ఇంజనీరింగ్ కళాశాలలలో ప్రవేశించడం ఎక్కువై పరిస్థితి ఆందోళన కరంగా పరిణమించినదన్నారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కొందరు వైస్ ఛాన్సలర్లు, ఇంజనీరింగ్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌పై ఒత్తిడి తెచ్చి "తమవారు" చేర్చుకొనవలసేటట్లు చేసిన సందర్భాలు తనకు తెలుసునన్నారు. అట్టి విద్యార్థులు సరియైన ఇంజనీర్లు కావడానికి మరో 10 సంవత్సరాలు పడుతుందన్నారు. అట్టి సందర్భాలను త్వరలో జాబితా వేసి ఇంజనీరింగ్ కళాశాలలు, సాంకేతిక సంస్థలకు ఆర్థిక సహాయంచేసే అఖిలభారత సాంకేతిక విద్యా కౌన్సిల్ దృష్టికి తేగలనని శ్రీ దేశ్‌ముఖ్ అన్నారు.

ఇంజనీరింగ్ కళాశాలలలో చాల ఎక్కువమందిని చేర్చుకోవడంగాక మెరిట్ ఉన్నవారిని చేర్చుకోవడం నేటి సమస్య అన్నారు. ప్రస్తుతం వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలలలో ఉన్న విద్యార్థులలో నూటికి 25 మందికే ఉన్నత విద్యను పొందడానికి తగిన అర్హత, తెలివి ఉన్నవని కొన్ని అంచనాల వలన తేలిందన్నారు. అందులో మూడోవంతు కంటె ఎక్కువమంది సాంకేతిక విద్యకు అర్హులుకారు.

పరీక్షాధికారిని కొట్టిన విద్యార్థి

హైదరాబాద్, డిసెంబరు 26

1958 అక్టోబర్ హెచ్.ఎస్.సి సప్లిమెంటరీ పరీక్షలో సిటీకళాశాల కేంద్రంలో చీఫ్ ఇన్‌విజిలేటర్‌నుకొట్టిన ఓమర్ పరీక్ష (నెం.6987) అనే విద్యార్థిని మూడుసంవత్సరాలపాటుడిబార్ చేసినట్లు సెకండరీ విద్యాబోర్డు కార్యదర్శి నేడు ప్రకటించారు.

దేశంలో మందుల ఫ్యాక్టరీల స్థాపన

అవకాశాలు మిక్కుటంగా ఉన్నవని పరిశీనానంతరం రష్యా నిపుణుల అభిప్రాయం

హైదరాబాద్, డిసెం 26

రష్యా సహాయంతో భారత దేశంలో ఐదు పెద్ద మందుల ఫ్యాక్టరీలను నెలకొల్పే అవకాశాల పరిశీలనకు ఆ మధ్య దేశంలో పర్యటించిన రష్యా నిపుణులు ముఖ్యమైన మందులకు భారత దేశం విదేశాలపై ఆధారపడవలసిన అవసరం లేదనీ, అట్టి యంత్రాగారాల స్థాపనకు అవసరమైన సంపద విస్తారంగా ఉన్నదనీ అభిప్రాయం వెలిబుచ్చినది.

ఆ నిపుణులు హైదరాబాద్ వచ్చినప్పుడు శస్త్ర పరికరాలు; క్రిమిహారుల ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి హైదరాబాద్ తగిన ప్రదేశమని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది, రాష్ట్ర వ్యవసాయ, ఖనిజ సంపదల దృష్ట్యా ఏంటి బయాటిక్ ఫ్యాక్టరీకి కావలసిన ముడి సరకులలో 60 శాతాన్ని సమకూర్చ గలమని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొన్నది.

లఘు పరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావు యిటీవల ఢిల్లీ వెళ్ళినప్పుడు కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ పానుకలని దేశంలో మందుల ఫ్యాక్టరీని నెలకొల్పేటప్పుడు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ అభిప్రాయాల్ని దృష్టిలో ఉంచుకోవాలని కోరారు, ఈ విషయమై భారత ప్రభుత్వం యింకా ఎట్టి నిర్ణయాన్నీ గైకొనలేదని శ్రీ భగవంతరావు నేడు విలేఖరులకు చెప్పారు.

సింతటిక్ మందులు, పైటో కెమికల్ పరిశ్రమ, శస్త్ర పరికరాల ఉత్పత్తి, ఎలక్ట్రో పరికరాలు, క్రిమిహారులు మరియు గ్రంథి సారాల తయారీ అనే ఐదు ఫ్యాక్టరీలకు రష్యా సహాయం చేస్తానన్నది.

శ్రీ గోలిశంకరయ్య నిరశనదీక్ష

నెల్లూరు, డిసెం 26

శ్రీ గోలిశంకరయ్య అను ఒక కాంగ్రెసువాది 21 వ తేదీ నుండి యిక్కడ నిరశనదీక్ష ప్రారంభించారు. నెల్లూరులోను ఇతర ప్రధాన స్థలాల్లోను పరసధరల దుకాణాలు తెరవడంకోసం ఆయన యీదీక్షను ఉద్దేశించారు-

శాస్త్రీయ విజ్ఞానవ్యాప్తి

ప్రొ॥ హుమాయూన్ కబీర్ ప్రసంగం

సాంగ్లి, డిసెం 26

ఈనాడు దేశంలో శాస్త్రీయ విజ్ఞానాన్ని వ్యాప్తిపరుప వలసిన ఆవశ్యకత ఎంతైనాకలదని శాస్త్రీయ పరిశోధనా సాంస్కృతిక వ్యవహారాల కేంద్రమంత్రి ప్రొ॥ హుమాయూన్ కబీర్ స్థానిక వెల్లింగ్టన్ కాలేజి వార్షికోత్సవంలో ప్రసంగిస్తూ అన్నారు.

శాస్త్రీయ విజ్ఞానాన్ని ఆధ్యాత్మిక విలువలనుండి ఏమాత్రం విడదీయరాదనికూడా ఆయన ఉద్బోధించారు. భారతీయ సాంస్కృతిక వైశిష్ట్యాన్ని పెర్కొంటూ శ్రీ కబీర్ ఎప్పుడూ క్రొత్తను ఇమిడించుకోగల అపారమైన భారతీయ సంస్కృతి విశ్వసంస్కృతికే పన్నెలు దిద్దిందన్నారు

లక్షన్నర ఖర్చుతో వెల్లింగ్టన్ కాలేజి ఉత్తర విభాగం నిర్మాణానికి నిన్న ఆయన శంకుస్థాపన చేశారు.

తాజావార్తలు

డాకా, డిసెం 26: పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ అయూబ్‌ఖాన్ ఇండో-పాకిస్తాన్ సరిహద్దు వివాదాల్ని ఉభయదేశాల ప్రతినిధులు సమావేశమై చర్చించి పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవడం అవసరమని నాల్గురోజుల పర్యటనకై యిక్కడికి రాగానే విలేఖరులకు చెప్పాడు.

... .

న్యూఢిల్లీ, డిసెం 26: ఘానా ప్రధాని వక్రుమా నేడు రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్‌ను కలుసుకొని చర్చలుజరిపి, రాత్రి ఆయనతో విందు గుడిచారు. నేటి సాయంత్రం రెండోసారి ఆయన ఇండియా 1958 ప్రదర్శనం చూశారు.

మంచి అవకాశము!
అమ్మకం విరివిగా జరుగుచున్నది త్వరపడి కొనండి.
గొప్ప తగ్గింపు ధరల అమ్మకం
11.12-58 నుండి 31-12-58 వరకు
తగ్గింపు 6 1/4 శతి నుండి 37 1/2 శతి వరకు
కంచి, బనారసు, బెంగుళూరు, మైసూరు,
కతాన్, షిఫాన్, నైలాన్ చీరెలు.
మరియు
అన్నిరకాల ఆర్టు సిల్కుచీరెలు, రవికెలు, కణుముల పైనమాత్రమే
బి. వెంకయ్య
(బెజుగం వెంకయ్య)
కింగ్స్‌వే, సికిందరాబాద్. ఫోన్: 6848.
Laxmi & Co.

1959 సంవత్సరానికి రేడియో లైసెన్సులు

హైదరాబాద్, డిసెం 26

1958 రేడియో లైసెన్సులు డిసెంబరు 31వ తేదీతో అంతమవుతాయి. 1959 సంవత్సరానికి పోస్టాఫీసు పని చేసే ఏరోజైనా లైసెన్సు రిన్యూ చేయించుకోవచ్చు. 1959 జనవరి నెల అంతానర్పాటైవుండదు. జనవరితర్వాత లైసెన్సుఫీజుకాక సర్చార్జి అదనంగా చెల్లించుకోవలసివుంటుంది- ఈసంవత్సరపు లైసెన్సుగడువు పూర్తి కావచ్చిందని లైసెన్సుదార్లకు విడివిడిగా తెలియజేయబడదు- రిన్యూ చేయించటానికి పూర్వపు లైసెన్సు చూపించాలి-అది పోగొట్టుకున్న యడల, ఆ విషయం తెలిపి లైసెన్సు ఫీజు ధరావత్తు చేసి పోయిన దానికి బదులు లైసెన్సు 2 రూ-లు చెల్లించి హైదరాబాదు తంతి తపాలాశాఖ డైరెక్టరు వద్దనుండి పొందాలి- 1-11-58 నుండి ప్రతిరేడియోకుఒకలైసెన్సువుండాలి- ఒకరివద్దనే ఎక్కువ రేడియోలువుంటే ఒక్కొక్కలైసెన్సుచాలదు-యిప్పటివరకు యీ విధంగా వున్నవారు రిన్యూ చేయించుకునేటప్పుడు విడివిడి లైసెన్సులు తీసుకోవాలి- రేడియో పనికిరాని స్థితిలోవుంటే ఆవిషయం తెలియపరిచినయడల మినహాయింపు సర్టిఫికెట్ యిస్తారు- ఎక్కువ రేడియోలున్నవారు. అదనపు వాటిని అమ్మదలిస్తే ఆ విషయం తెలియపరచాలి- 1-11-58 నుండి యిస్తున్న లైసెన్సులు ఒకరొకరు మార్చుకోవచ్చు- అంటే అరేడియో లైసెన్సు, కొన్నవారిపేరున లేకున్నా పనికివస్తుంది- అయితే అమ్మేవారు పోస్టాఫీసులో యీ విషయం తెలిపి లైసెన్సుమీద కొత్తవారిపేరు వగైరాలు వ్రాయించి ఎండార్సు చేయించాలి-

.....

దేశీయ ఉత్పత్తుల పెంపుదలకు ప్రోత్సాహం

కేంద్ర ప్రభుత్వ కొనుగోలు విధానం గురించి వివరణ

మద్రాసు, డిసెంబర్ 26

కొనుగోళ్లన్నీ, సప్లయిలు, డిస్పోజల్సుశాఖ డైరెక్టరు జనరల్ కార్యాలయం ద్వారా జరగాలని భారత ప్రభుత్వం చేసిన నిర్ణయం కేవలం పొదుపరితనాన్ని సాధించడానికేకాదనీ, ఆయా పరిశ్రమలకు పెద్ద మొత్తాలలో సరుకును ఖరీదుచేసే విషయం పరిశ్రమలకు ముందుగా తెలియజేసి దేశీయ ఉత్పత్తులను గరిష్ఠ స్థాయిలో పెంపొందించడానికి సహాయపడడానికనీ భారత ప్రభుత్వ సప్లయిలు, డిస్పోజల్సు డైరెక్టరు జనరలు శ్రీ వి.ఎస్. రాజన్. యిక్కడ ప్రాంతీయ కొనుగోళ్ల సలహా మండలి తొలి సమావేశాన్ని యీనెల 28న ప్రారంభించినప్పుడు పేర్కొన్నారు.

పరిశ్రమలకు అత్యవసరంగా కావల్సిన వస్తువులు దేశంలో ఉత్పత్తి కాని సందర్భంలోనూ, సరిపడినన్ని లేని సందర్భంలో తప్ప యితరశాఖ దిగుమతులు అనుమతించబడవని శ్రీ రాజన్ స్పష్టపరిచారు.

సప్లయిలు, డిస్పోజల్సుశాఖ డైరెక్టరు జనరలు కార్యాలయం కొనుగోళ్ల విలువ 1953-54 లో 66 కోట్ల రూపాయలు కాగా, 1957-58 నాటికి అది 200 కోట్ల రూపాయలకు పెరిగినదని ఆయన వెల్లడించారు. దేశీయ ఉత్పత్తుల నిష్పత్తి నూటికి 58 వంతుల నుంచి 80 వంతులకు పెరిగినదనీ, ఇది అతి ముఖ్యమైన విషయమనీ చెపుతూ క్రిందటి సంవత్సరంలో దేశీయ పరిశ్రమల నుంచి 160 కోట్ల రూపాయల విలువగల స్టోర్సు ఖరీదు చేశామని ఆయన చెప్పారు.

మద్రాసు,ఆంధ్రప్రదేశ్,మైసూరు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాలతో కూడిన దక్షిణ ప్రాంతంలో గతమూడు సంవత్సరాలలోనూ కొనుగోళ్ళ విలువ 11 కోట్ల రూపాయలనుంచి 17 కోట్లకు పెరిగిందనీ, యీ ప్రాంతంలో ఉత్పత్తులు మరింత పెంపొంది హెచ్చు మొత్తాలలో సరుకులను ఈ ప్రాంతం నుంచి ఖరీదు చేయడానికి అవకాశం వున్నదన్న ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు.

ఈ మండలిలోని భారీ పరిశ్రమల ప్రతినిధులు చిన్నతరహా పరిశ్రమల ఉత్పత్తులను గరిష్ఠ మొత్తంలో వినియోగించుకునేట్లు చూడాలనీ, చిన్నతరహా పరిశ్రమలు 1958-54లో 70 లక్షల రూపాయల విలువగల వస్తువులను అందచేశాయనీ, 1957-58 లో యీ మొత్తం 260 లక్షల రూపాయలకు పెరిగిందనీ శ్రీ రాజన్ పేర్కొన్నారు.

...—

పెకింగ్‌కు పాకిస్తాన్ కొత్త రాయబారి

పెకింగ్, డిసెంబర్ 26

చైనా ప్రజా రిపబ్లిక్ వైస్ చైర్‌మెన్ మార్షల్ చుటె పాకిస్తాన్ కొత్త రాయబారి డాక్టర్ ఎ- ఎమ్- మల్లిక్ అధికార పత్రాల స్వీకరించారు-

విళంబి సం॥ మార్గశిర బ॥ పాడ్యమి
ఉ 9-58 పునర్వసు రా 8-51
వ వ 8-30 మొ॥ 5-9 వరకు
(శాలివాహన శకము: 6-10-1880)
1958 డిసెంబర్ 27 శనివారము

మానవుని స్వభావం

"మానవుడు స్వభావ సిద్ధంగా సజ్జనుడు. కనుక అతడు దొంగలకు, మోసగాండ్లకు కాక సాధుపురుషులకు మాత్రమే నమస్కరించుచున్నాడు. ఎందువల్లనంటే అతని అంతరాత్మ పవిత్రమైనది. నిర్మలమైనది. మానవుడు పరిస్థితులకు వశుడై దురాచారుడగుచున్నాడు. దురాచారములప్రవాహములో ప్రవహిస్తున్నాడు. కాని యేక్షణ మందైనను అతనికి వస్తువుయొక్క స్వచ్ఛమైనదర్శనమైనపుడుఏదోఒక కారణమున అతడు వెంటనే పరివర్తనం చెందగలడు."

— వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 32580

1958 డిసెంబర్ 27 శనివారము

తెలుగు లిపి సంస్కరణ

తెలుగు లిపి సంస్కరణమును గూర్చి సూచనలు గావించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నియమించిన సంఘము త్వరలో పనిని ప్రారంభించ గలదని తెలియుచున్నది. నాలుగైదు నెలలలో పని పూర్తియై వీరి నివేదిక ప్రకటితము కాగలదని ఆశించుచున్నాము. లిపి సంస్కరణ సంఘమువారు తమ కార్యవిధానమునుయెట్లునిర్ణయించుకొనిరో తెలియదు. బహుశా త్వరలోనే యీ విధానమునుగూర్చి కొన్ని వివరాలు తెలియ వచ్చును. లిపి సంస్కరణము అత్యంత ప్రధానమైన సమస్య. అనేకులకుఇందులో అభిరుచి కలదు. ఇటువంటివారి అభిప్రాయాలను యీ సంఘము గమనించ వలసిన అవశ్యకత కలదు.

లిపి సంస్కరణను గూర్చి ఒక ప్రశ్నావళి సిద్ధము చేసిన బాగుండగల దేమోయని మేము యీ సంఘమునకు సూచించుచున్నాము. ఇటువంటి ప్రశ్నావళి సిద్ధమైన తరువాత దీనినిప్రకటించి మరియు ఇందులో అభిరుచిగలవారికి వారి అభిప్రాయాలను తెలుసుకొనుటకు వీలుపడగలదు. కొంతమందిని యీ సందర్భములో యీ సంఘమువారు సంప్రదించి చర్చించుట గూడ బాగుండ గలదనికూడ మేము సూచించుచున్నాము.

ఈ సంఘములో సభ్యులైనయొకరు ఆంధ్ర కర్ణాటక భాషలకు ఏకలిపి యుండవలెనను ఉద్యమము నొకదానిని లేవదీసి, కర్ణాటకప్రాంతమున యీ విషయమై కొంతప్రచారము గావించియున్నారు. ఉభయ భాషలకు ఏకలిపి ఉండవలెనను అభిప్రాయమును మేముకూడ బలపరచియున్నాము. తెలుగు సీమలో యీ విషయమై ఇంతమట్టుకు తగిన ప్రచారము జరిగినట్లు కనుపించదు. మాకు తెలిసినంత వరకు ఆంధ్ర కవిపండితులలో యీ విషయమై అభిప్రాయ ప్రకటన గావించినవారిసంఖ్య చాల స్వల్పముగా నున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నియమించిన సంఘమువారు యీ విషయమైసమగ్ర పరిశీలనగావించగలరని ఊహించుటకు అవకాశము కలదు. ఇటువంటి సమగ్రపరిశీలన కొరకు ఆంధ్రదేశములోని కవి పండితులయొక్కయు, సారస్వత సంస్థలయొక్కయు అభిప్రాయ సేకరణ మిక్కిలి అవసరము.

లిపి సంస్కరణము యొక్క ప్రధాన ఉద్దేశము ఆధునిక అవసరాలను గమనించి, అందుకు ఉపయుక్తమైన విధముగా రూపొందించుకొను ఆవశ్యకత కావున యీ సందర్భములో టైపు, లినోటైపు, పార్టుహాండు మొదలైన అవసరాలను గూర్చి బాగుగా ఆలోచించవలసిన అవసరము కలదు. ఫ్రీక్వెన్సీ మొదలైన సాంకేతిక విషయాలను గూర్చి జరుగుచున్న పరిశోధనలను యీ సంఘమువారు గమనించుట అత్యంత అవసరము. తెలుగులిపి సంస్కరణకు వివిధ పత్రికలలో ప్రకటితమైన అభిప్రాయాలను, వ్యాసాలనుకూడ యీ సందర్భములో లిపిసంస్కరణ సంఘమువారు గమనించ వలసిన ఆవశ్యకత కలదు. ఆధునిక కాలానుగుణ్యమైనపద్ధతిలో ఆధునిక ఆవసరాలను పరిపూర్తి చేయునట్లుగా మన లిపి సంస్కరణము జరుగవలసి యున్నది. అందుచేత సంఘమువారు యీ కర్తవ్య నిర్వహణలో యీ సంగతులన్నియును గమనించగలరని ఆశించుచున్నాము.

1951, 1957 ఎన్నికల విశేషాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 26

న్యాయబద్ధమైన స్వేచ్ఛాపూర్వకమైనఎన్నికలు భారత ప్రజాస్వామ్య రాజకీయజీవిత సంప్రదాయంలో భాగంగా స్థిరపడినవని దేశంలో జరిగిన రెండవ ఎన్నికలను గురించి విడుదలైన నివేదిక తెలుపుతున్నది. ఈ నివేదిక 815 పేజీలుంది. ఈ నివేదికలో పేర్కొనబడిన విశేషాలు లఘుపట్టికను యీ దిగువ గమనించగలరు.

	1951-52	1957
లోకసభ:-		
స్థానాల సంఖ్య	489	494
నియోజక వర్గాల సంఖ్య	401	408
ఏకసభ్య	314	312
ద్విసభ్య	86	91
త్రిసభ్య	1	—
పోటీ చేసిన అభ్యర్థుల సంఖ్య	1874	1519
శాసన సభలు:-		
స్థానాల సంఖ్య	3283	3102
నియోజక వర్గాల సంఖ్య	2708	2618
ఏకసభ్య	2124	1984
ద్విసభ్య	578	584
త్రిసభ్య	1	—
పోటీ చేసిన అభ్యర్థుల సంఖ్య	15361	10177
పోలింగు జరిగిన రోజులు	120	19
	రు.	రు.
ఎన్నికలకయిన మొత్తంఖర్చు	10,45,47,099	5,90,21,786
ప్రతి ఎన్నికలోనూ ప్రతి ఓటరుపై అయిన ఖర్చు	4.8 అణాలు	2.4 అణాలు
పార్లమెంటు, [శాసనసభ]		
పోలింగు శాతం:-		
పార్లమెంటరీ నియోజక వర్గాలు	51.07	47.54
శాసనసభ నియోజక వర్గాలు	...	49.29
పోలింగు కేంద్రాల సంఖ్య	1,96,084	2,20,478
బ్యాలట్ పెట్టెల సంఖ్య	24,78,850	21,00,981
ఎన్నికల పిటిషన్ల సంఖ్య	338	472
ఓటర్ల సంఖ్య	17 కోట్ల 30 లక్షలు	19 కోట్ల 30 లక్షలు.

సెప్టెంబరులో ఎగుమతులు

తేయాకుకు అగ్రస్థానం

కలకత్తా, డిసెం 26

పోయిన సెప్టెంబరులోఇండియాకు తేయాకు ఎగుమతుల వల్ల ఇతర వస్తువుల ఎగుమతుల ద్వారాకంటే ఎక్కువ విదేశీ ద్రవ్యం లభించింది- ఆ నెలలో 16.47 కోట్ల రూ. విలువగల తేయాకు ఎగుమతిఅయింది. అంటే మొత్తంఎగుమతుల విలువలో తేయాకు ఎగుమతుల విలువ దాదాపు నూటికి 28 వంతులు.

రాష్ట్ర సోషలిస్టు కమిటీని రద్దు చేయాలి

సికింద్రాబాద్ కార్యవర్గం తీర్మానం

సికింద్రాబాద్, డిసెంబర్ 26

పార్టీలో ఐక్యతను భగ్నపరుస్తున్న రాష్ట్ర నాయకులపై క్రమశిక్షణచర్య తీసుకోవాల్సిందిగా కేంద్ర కార్యాలయాన్ని కోరుతూ జిల్లా - నియోజక వర్గ కౌన్సిళ్ళ సంయుక్త సమావేశములో సికింద్రాబాద్ సోషలిస్టు పార్టీ కోరింది. దీనికి శ్రీ టి. సుందరం అధ్యక్షత వహించారు.

రాష్ట్ర కమిటీని రద్దు చేయాలని యీ సమావేశం సోషలిస్టులకుసూచించింది. జాతీయ కార్యవర్గంవారురాష్ట్ర సోషలిస్టుల ప్రత్యేక సమావేశం జరుపాలని కూడా సూచించబడింది.

సభ్యత్వ ఉద్యమానికి అడ్డు పడడం రసీదులు, జాబితాలు కేంద్ర కార్యాలయానికి చేరకుండా ఆటంక పరచడం మున్నగు పనులు రాష్ట్ర కమిటీ కావిస్తున్నందుకు నిరసన వెల్లడించబడింది.

ఈ దిగువవారితో కొత్త జిల్లా కార్యవర్గం ఎన్నుకోబడింది:

ఎ రాజమైసయ్య, [కార్యదర్శి], ఎం. సాంబమూర్తి, మాచెర్ల నరసింగరావు, పాపయ్య, ఎస్. రామస్వామి, బాలయ్య, షేక్ ఖాన్.

వరదనివారణలో స్వల్పకాలిక కార్యక్రమం సంపూర్తి

కేంద్ర వరద నివారణ మండలి సమావేశంలో కేంద్ర మంత్రి ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెం 26

కేంద్ర వరదనివారణ మండలి 8వ సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ కేంద్ర ఇరిగేషన్, విద్యుత్ శాఖామంత్రి హఫీజ్ మహ్మద్ ఇబ్రాహీమ్ నదులకు గట్టులుకట్టడం, కాలువల మరమ్మతు — వీటితో కూడిన వరద నివారణ కార్యక్రమం పూర్తి అయిందనీ, లేదా ద్వితీయ ప్రణాళిక మిగిలిన కాలంలో పూర్తి అవుతుందనీ అన్నారు.

వరద నివారణ కార్యక్రమంలోనూ అసలు నీటి వనరులను అభివృద్ధి చేయడంలోనూ సరిగా ప్రణాళికలను రూపొందించడం, సమన్వయపరచడం ఆయా పథకాల ప్రాధాన్యాన్ని నిర్ణయించడం— వీటి అవసరం యెంతయినా వుందని ఇందుకు కేంద్ర జల-విద్యుచ్ఛక్తిసంస్థ సహాయాన్ని మరింత స్వేచ్ఛగా ఉపయోగించుకోవచ్చుననీ ఆయన అన్నారు. నేలమీద మురుగు నీటి పారుదల సౌకర్యాలనూ, నీరు నిలవ ఉండకుండా నివారించే సౌకర్యాన్నీ అభివృద్ధి చేసేందుకు మరింత శ్రద్ధవహించాలన్నారు.

ఈ సమావేశానికి హాజరైనవారిలో కేంద్ర ఇరిగేషన్. విద్యుత్ శాఖా మంత్రి శ్రీ లైశుక్‌లాల్ హాథీ జమ్ము కాశ్మీర్, అస్సాం రాష్ట్రాల ముఖ్యమంత్రులూ, ఆంధ్రప్రదేశ్, అస్సాం బీహారు, బొంబాయి, మధ్యప్రదేశ్, ఒరిస్సా, పంజాబ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో వరదనివారణ కార్యక్రమాలను చూస్తున్న మంత్రులూ వున్నారు. ప్రణాళికా సమితి సభ్యులు శ్రీ సి.ఎం. త్రివేది, కేంద్ర ఇరిగేషన్, విద్యుత్‌శాఖ ప్రణాళికా సమితుల, రాష్ట్రప్రభుత్వాల ఉన్నతోద్యోగులూ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

1958 లో వరదల పరిస్థితినిగురించి సమీక్షిస్తూ, అస్సాం,పశ్చిమబెంగాల్, బీహారు, పంజాబు,ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో వరదలవల్ల విపరీతమైన నష్టం కలిగిందనీ,మిగిలిన రాష్ట్రాలలో ఆ నష్టం అంతగాలేదనీ, వరదలకు కారణం అతివృష్టేననీ, ఢిల్లీలోనూ, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలోనూ కూడా అతి విపరీతంగా వర్షాలుపడినందున 1958 లో వరదలు వచ్చాయనీ ఆయనన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్టణం, శ్రీకాకుళం, జిల్లాలలో వంశధార, నాగావళి, శారద, భూచానదీ ప్రాంతాలకు యిదివరకెన్నడూ లేనంత ఎక్కువగా నష్టం కలిగిందనికూడా ఆయన చెప్పారు.

ఇంకా సమాచారం పూర్తిగా అందనందున, వరదలవల్ల రాష్ట్రాల్లో యెంతసొమ్ము నష్టమయిందో మొత్తంమీద చెప్పడం వీలుపడదని అన్నారు. అయితే మొత్తంమీద చూసుకుంటే 1958 లో వరదలవల్ల కలిగిన కష్టం అంతకుముందు సంవత్సరాల నష్టంకంటే యెక్కువ కాదన్నారు.

——

"పోస్టర్ల" పోటీ గడువు తేదీ పొడిగింపు

న్యూఢిల్లీ, డిసెం 26

జాతీయ ఆధునిక కళాఖండాల మందిరాన్ని ఎక్కువ ప్రచారంలోకి తీసుకురావడానికి భారత ప్రభుత్వం ఏర్పాటుచేసిన "అఖిల భారత పోస్టర్ల పోటీ" గడువు తేదీ 1958 డిసెంబరు 15 నుంచి 1959 జనవరి 15 వ తేదీకి పొడిగించారు.

ఈ పోటీకి మొదటి బహుమతి 250 రూపాయలు, రెండవ బహుమతి 140 రూపాయలు. ఈ పోటీకి సంబంధించిన పూర్తి సమాచారం కావల్సిన వారు యీ క్రింది చిరునామాకు వ్రాయాలి: క్యూరేటరు, నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్టు, జైపూర్ హౌస్, న్యూఢిల్లీ.

తేయాకు ఎగుమతుల తరువాత జనపనార వస్తువుల ఎగుమతులు అగ్రస్థానం వహించాయి. వీటివల్ల 6 - 41 కోట్ల రూ. విదేశీ మారక ద్రవ్యం లభించింది. సంచులు కొత్తవీ పాతవీ 4 95 కోట్ల రూ. విలువగలవి ఎగుమతి అయాయి. 3.84 కోట్ల రూ. కిమ్మతుగల వస్త్రాలు ఎగుమతి అయాయి. 1,66,66,195 రూ. విలువగల తోళ్లు 1,65,41.065 రూ. విలువగల ముడిప్రత్తి ఎగుమతి అయాయి. 1,64,09,269 రూ. తినుబండారపు గింజలు, 1.05,46.674 రూ. మాంగనీసు ఖనిజం, శుద్ధిచేసిన మాంగనీసు పదార్థాలు ఎగుమతి అయాయి. ఈనెలలో 2.55 కోట్ల రూ. బియ్యం, 2.17కోట్ల రూ. గోధుమ, నాసిరకం గోధుమ, 1.99 కోట్ల రూ- ఇనుము, ఉక్కు, దిగుమతి అయాయి. పాలు, మీగడ, కొబ్బరి, ఇంధనతైలాలు, విటమిన్లు, ఆంటిబయాటిక్‌లు గూడా విరివిగా దిగుమతిఅయాయి-

భారతదేశం బ్రిటన్‌నుంచి వస్తువులను ఎక్కువగా దిగుమతి చేసుకుంది. అంతేకాక బ్రిటన్ భారతదేశపు వస్తువులను ఎక్కువగా కొనుగోలు చేసింది. భారతదేశపు మొత్తం వ్యాపారంతో సుమారు ఒకటి 25వంతులు ఆదేశంలోనే జరిగింది. వ్యాపారశేషం ఇండియాకే అనుకూలంగా ఉంది. పాకిస్తాన్‌తో జరిగిన వ్యాపారంలో పాకిస్తాన్ ఇండియా 18.11.000 రూ. సొమ్ము యివ్వాలింది.

డా॥ నుక్రుమాకు ఢిల్లీ విశ్వవిద్యాలయ గౌరవ పట్టు ప్రదానం

ప్రత్యేక స్నాతకోత్సవములో ప్రబుద్ధాఫికాకుడా॥ రాధాకృష్ణ సౌహార్ద సందేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 26

ఘానా ప్రధాని డా॥ కృమే నుక్రుమాకుయీవేళఢిల్లీ విశ్వవిద్యాలయంవారు గౌరవడాక్టర్ పట్ట ప్రదానం జావించారు. పట్టాన్ని డా॥నుక్రుమాకు అందజేస్తూ ఉపరాష్ట్రపతి ఢిల్లీ యూనివర్సిటీ ఛాన్సెలర్ అగు డా॥ రాధాకృష్ణ నవ ఆఫ్రికా నిర్మాణంలో మీ ప్రయత్నాలన్నింటికీ మాసహాయ సామర్థ్యాలుండగలవనీ సమైక్యఆఫ్రికాను మీరుసాధించగలరని ఆశిస్తున్నామనీ అన్నారు. వైస్‌ఛాన్సెలర్ డా॥ వి. కె. ఆర్. వి. రావు డా॥ నుక్రుమాను భారత దేశ సుహృద్వర్యుడుగా ఉగ్గడించారు.

భారత ప్రధాని శ్రీ నెహ్రూ యీ ప్రత్యేక స్నాతకోత్సవానికి హాజరు అయ్యారు.

ఘానా ప్రధాని డా॥ నుక్రుమా ప్రసంగిస్తూ యీ సన్మానం వ్యక్తిగతముగా నాకుకాదని ప్రబుద్ధాఫ్రికాను మీరు సన్మానిస్తున్నారనీ అన్నారు. 'తన రాజకీయ జైత్రయాత్రకి తోడ్పడిన మహాత్మాగాంధీ,జవహర్‌లాల్ నెహ్రూల రచనలను ప్రస్తావించి వారికి తనకృతజ్ఞత లాయనఅందజేశారు. శాస్త్రీయ పారిశ్రామిక సాంకేతిక రంగాలలో అభివృద్ధి సాధించనిదే రాజకీయ స్వాతంత్ర్యం నిరుపయోగం కాగలదని తాము కూడా గుర్తించి తమ విద్యావిధానంలో శాస్త్రీయ సాంకేతికవ్యవహారాలకు ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు ఘానా ప్రధాని చెప్పారు. అటుసాంకేతిక రంగంతోపాటు ఇటు ప్రజల మేధావిద్యానికి ఆధ్యాత్మిక కతకు తోడ్పడేటట్లు తమ విద్యావిధానాన్ని రూపొందిస్తున్నామనిఆయనఅన్నారు. ఆఫ్రికా రాజ్యాలన్నీ యీ మధ్య ఆఫ్రికాలో సమావేశమయినప్పుడు పరస్పరం విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక శాస్త్రీయ సంబంధాల్ని పెంపొందించుకోవాలని తీర్మానించిన సంగతిని ఆయనప్రస్తావించారు. ప్రబుద్ధాఫ్రికా స్వరూపం కేవలం ఆఫ్రికాకీలాన్ని కలిగి ఉండడమే గాక అంతర్జాతీయ దృష్టినికూడా సంతరించుకుంటుందని ఆయన తెలిపారు.

.....

విశాఖపాల సప్లయి యూనియన్‌కు రాష్ట్ర ప్రభుత్వ సహాయం

హైదరాబాద్, డిసెంబర్ 26

విశాఖపట్నం నహార పాల సప్లయి యూనియన్ వారు కొన్ని యంత్రాలు పరికరాలు కొనడానికి గాను రాష్ట్రప్రభుత్వం రు. 8970 లు సబ్సిడీగా రు. 5981 ఋణంగా ఇవ్వడానికి మంజూరు చేసింది.

నాల్గోబిడ్డ పిమ్మట ప్రసూతిపన్ను విధింపు

కుటుంబ నియంత్రణావశ్యకతపై ఆలిండియా మెడికల్ కాన్ఫరెన్సులో అధ్యక్షుడు డా॥ కరుణాకరన్ సూచన

కటక్, డిసెం 26

ఈనాడు జనాభా పెరుగుదలను అదుపులోఉంచడం చాల ప్రధాన సమస్యగా తయారయినందున జపాన్‌లోవలెనే గర్భస్రావాల్ని చట్టబద్ధంచేయాలనీ లేదా ప్రసూతిపన్ను విధించాలనీ ఆలిండియా మెడికల్ కాన్ఫరెన్సుకు అధ్యక్షత వహిస్తూ డా॥ సి.ఎం. కరుణాకరన్ అన్నారు

తన సూచనకు దేశములో చాల మంది ప్రతికూల్యం కనబరచడము సహజమంటూ డా॥ కరుణాకరన్ "బహుళా ప్రతి శిశు జననానికి కొంత పన్ను విధించడం ఆమోదనీయం కావచ్చు" నన్నారు. నాలుగవ సంతానమునుండి అపైప్రసూతులకు ఈపన్ను విధించాలనీ, సంతానం ఎక్కువవుతున్నకొద్దీ పన్ను ఎక్కువ కావాలనీ ఆయన సూచించారు.

డాక్టర్లంతా కనీసం వారానికొక సారయినా తమ కాలాన్ని కొంత వినియోగించి కుటుంబనియంత్రణ కార్యక్రమంకోసం శ్రమదానం చేయాల్సిందిగా కూడా డా॥ కరుణాకరన్ ఉద్బోధించారు.

ఆలిండియా మెడికల్ కాన్ఫరెన్స్ 35వ సమావేశం నేడిక్కడ ప్రారంభమయింది. ఒరిస్సా గవర్నర్ శ్రీ బై-ఎన్- సుక్తాంకర్ పారంభోత్సవం జరిపారు.

దేశంలో దొంగతనంగా మందుల్ని తయారు చేయడం, కల్తీ మందులను అమ్మడం మున్నగు నేరాలకు అతితీవ్ర చర్యల్ని గైకొనాలనీ, యే మాత్రం దయజూపరాదనీ శ్రీ సుక్తాంకర్ తన ప్రారంభోపన్యాసంలో ఉద్ఘాటించారు ఈనాడు వైద్యసౌకర్యాలు ఎంతగానో విస్తరించాల్సినఅవశ్యకతఉంది. కాగా ప్రభుత్వము, డాక్టర్లు కూడా యీ పరిస్థితిని గమనించి మందులు, వైద్యసౌకర్యాలు పేదలకందుబాటులో ఉండేరీతికి తేవాలిఅని ఒరిస్సాగవర్నర్ కోరారు.

మహాసభకు అధ్యక్షత వహించిన డా॥ కరుణాకరన్ కుటుంబ నియంత్రణ ప్రాధాన్యాన్ని వక్కాణించారు జనాభా పెరుగుదల వలన ఇతర సమస్యలు అటుంచి పుష్టికరపరిస్థితులు దిగజారి పోతాయనీ, శారీరక బలహీనత సంక్రమించి సరయిన ఇండ్లువాకిండ్లు లేనిస్థితి, విద్యాహీనత తయారై నిరుద్యోగుల సంఖ్య అధికం కాగలదనీ ఆయన హెచ్చరించారు.

కృత్రిమంగాగర్భనిరోధానికి ప్రయత్నించడం మహాపాపమనుకొనే వారిని బలవంతపెట్టబోము. అయినా జీవితాన్ని అభివృద్ధిదాయకం చేసుకోడానికి అనువుగా కృత్రిమ గర్భనిరోధవిధానాలు విజయప్రదం అవుతున్నప్పుడు వాటినెందుకు వ్యతిరేకించాలి? సమయినా కుటుంబ నియంత్రణం జాతి యోదయమంగా భూషింపదగాలి. దాని నుండి ఎవ్వరూ తప్పించుకోరాదు అని డా॥ కరుణాకరన్ అన్నారు. కృత్రిమ గర్భనిరోధ విధానాలు ఇష్టంలేనివారు మరే ఇతర అంగీకారయోగ్యమయిన పద్ధతులనయినా అనుసరించనివ్వండి, కావలసినది ఫలితం జనాభా నిరోధం అని కూడా ఆయనప్రస్తావించారు.

కుటుంబ నియంత్రణపట్ల మనం నిజంగా శ్రద్ధగలవారమైతే జపాన్‌లో వలె గర్భస్రావాల్ని చట్టబద్ధంచేద్దాం. ఇలా గర్భస్రావాల్ని చట్టబద్ధం చేసినందువలన జపాన్‌లో 1958 నుండి ఈ గర్భస్రావాల సంఖ్య పెరిగి ఏటా ఇప్పుడు ఆసంఖ్య 10 లక్షలు దాటాయి; అంటేజననాలసంఖ్యతోసమానమన్నమాట అని డా॥ కరుణాకరన్ తెలిపారు.

ఇదికాకుంటే నాలుగవ సంతానం తర్వాత క్రమంగాఅధికంచేస్తూప్రసూతిపన్ను విధించడం అంగీకారయోగ్యంగా ఉండగలదేమోనని కూడా డా॥ కరుణాకరన్ అన్నారు.

"ఇలాంటి ప్రసూతి పన్ను వల్ల అమాయకలగు పల్లెటూరి మహిళలకు అన్యాయం జరుగుతుందని అనవచ్చు. ఈ అన్యాయం తొలగింపవచ్చు. జనరల్ రిజిస్ట్రేషన్ శాఖవారు, ప్రయోగశాలలో యూనిట్లలో పనిచేసే మంత్రసానులు ప్రతిమహిళ మూడవ సంతానాన్ని నోటుచేయాలి.అప్పుడు గర్భనిరోధానికి ఉచితంగా ఆపరేషన్ సౌకర్యాలు కల్పించాలి. ఇక ముందు ప్రసూతులకు పన్ను ఉంటుందని కార్యాభర్తలకు తెలియజేయాలి. ఇలాచేస్తే కుటుంబనియంత్రణం విద్యాగంధం లేనివారిలోకూడా విజయవంతం కాగలదు" అని డా॥ కరుణాకరన్ వివరించారు.



నిశ్చయమైన భవిష్యత్తుకు
జీవిత భీమా

భవిష్యత్తులో మీ పిల్లల అభివృద్ధికి
యిప్పుడే మీ జీవితాన్ని
భీమా చేయండి

లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

వల్ ఆఫీసు:-
హైద్రాబాద్ కోపరేటివ్ ఇన్స్యూరెన్స్ బిల్డింగ్
బషీర్ బాగ్‌రోడ్, హైద్రాబాద్ (ద)
బ్రాంచీలు:-
అనంతపూర్, హైద్రాబాద్, కర్నూల్, నిజామాబాద్,
సికింద్రాబాద్, వరంగల్.

నిజామ్స్ ప్రయివేట్ ఎస్టేట్ ఆస్తి
వేలం అమ్మకము

49, పింగిల్ & డబుల్ అంతస్తుల పావులు 1958 డిశంబర్ 27 శనివారం ఉ॥ 10-30 గం॥ రెండు బంగ్లాలతో 2 పెద్ద ప్లాట్లు 1958 డిశంబర్ 28 ఆదివారం ఉ॥ 10-30 గం॥ చార్ మినార్ వద్ద పంచ మొహల్లాకు అనుకొని సిమెంటురోడ్డు పైన యున్నవి. ప్రతి ప్లాటు సుమారు 8000 చ. గ. గలిగి ప్రతిదానిలోను ఒక అందమైన బంగ్లా యున్నది. సినిమా హాలు లేక కోఆపరేటివ్ కాలనీ నిర్మించుటకు మహత్తరావకాశము:

సంప్రదించండి:-
ది రాయల్ ఆక్షనీర్స్ (రిజిస్టర్డు)
స్టాక్ ఎక్స్ఛేంజి బిల్డింగ్,
సెంట్రల్ బ్యాంక్ సుల్తాన్ బజార్,
(A. A.) హైద్రాబాద్. ఫోన్: 4544.

నేడు 2 ఆటలు: 5-0, 9-15 గం॥
చలనచిత్ర చరిత్రలో ఎన్నడూ తెరనలంకరించని అద్భుత చిత్రము.
Cecil B. DeMille's
THE TEN COMMANDMENTS
ది టెన్ కమాండ్‌మెంట్స్
పంచరంగుల చిత్రము
PLAZA - ప్లాజా
Secunderabad, సికింద్రాబాద్.
ఫోన్: 6555.
ప్రవేశరుసుము:- రు. 3/50 మరియు రు. 3/- లకు మాత్రము.
ప్రతి రోజు ఉ॥ 11-0 గం॥ నుండి 1-0 గం॥ వరకు అడ్వాన్సు బుకింగ్.
రు. 3/50. 3/-, 1/80 & న. పై. 90/-

అద్భుతమైన 8 వ సంయుక్త వారము
ఉత్తమ సంగీతము, మహత్తర ఘట్టములు గల ఉత్తమ కథావస్తువు.
అమియా చిత్రా వారి
* డి వెస్టిన్ *
తా॥ ప్రదీప్‌కుమార్, మాలాసిన్హా, కె. ఎన్. సింగ్, దేశిరాని, ధుమల్, జానీవాకర్.
దర్శకత్వం: శక్తిసామంత్. సంగీతం: ముకుల్ రాయ్.
రాయల్ & మనోహర్
హైద్రాబాదు సికింద్రాబాదు
నేడు 3 ఆటలు:- 3-30, 6-30 మరియు 9-30
(Trupix) శ్రీ రామ్ పిక్చర్స్ విడుదల.

కర్నూలుమున్సిపల్ అధ్యక్షునిపై విశ్వాసరాహిత్యం

తీర్మానం వీగిపోయిందని ఆర్. డి. ఒ. ప్రకటన

కర్నూలు, డిసెం 26

కర్నూలు పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీమహబూబ్ అలీఖాన్ (ఎం-ఎల్-ఎ-)పై 32 మంది సభ్యులకుగాను 17 మంది సంతకాలతో అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించినందున గత 22వ తేదీన స్థానిక రెవిన్యూడివిజనల్ ఆఫీసరు అధ్యక్షతన సమావేశమైన సందర్భంలో అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా శ్రీయుతులు ఎస్-ఎ గఫూర్, టి-కె-ఆర్-శర్మ, మహ్మదు గౌను, బాషా, వహాబ్, అయ్యన్న హాజరైనారు. మహబూబ్ అలీఖాన్ (చైర్‌మన్)వచ్చారు శ్రీకాసులచిన్న తిమ్మయ్య 'మినిట్సు' పుస్తకంలో సంతకం చెయ్యకుండా వెళ్ళారు. తీర్మానానికి ప్రతికూలంగా దాదాపు 26 మంది సభ్యులు హాజరుకాలేదు. తదుపరి అవిశ్వాస తీర్మానము ఓడిపోయినట్లుగా రెవిన్యూడివిజనల్ ఆఫీసరు ప్రకటించారు.

కొబ్బరిపీచు పరిశ్రమ

రాష్ట్రప్రభుత్వంచే శిక్షణ పాఠశాలల ఏర్పాటు

హైద్రాబాద్, డిసెం 23

తూర్పుగోదావరిజిల్లా, శ్రీకాకుళం జిల్లా, పశ్చిమ గోదావరి, నెల్లూరు జిల్లాల్లోగల 96300 ఎకరాల కొబ్బరి తోటలుగల ప్రాంతాలందు కొబ్బరి పీచుతో వస్తువులు తయారుచేసే శిక్షణ పాఠశాలలను రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసింది.

ఇక్కడ యీకొబ్బరిపీచు పరిశ్రమ సరిగా అభివృద్ధి చెందక పోవడానికి రెండు కారణాలున్నాయి. కొబ్బరి కాయలు రెట్టునుండి కోసిన పిమ్మట ఒక నెలవరకూ పీచు తీయరు. తీసిన తరువాతకూడా ఆపీచు పూర్తిగా పరిశ్రమకు వినియోగంకాదు. ఇక్కడ వంటచెరకు ధర అధికంగా ఉన్నందున యీపీచు ఎండబెట్టి వంట చెరుకుగా వాడడంకద్దు-

.....

జబల్‌పూర్‌లో చలిబాధ

జబల్‌పూర్, డిసెం 26

జబల్‌పూర్ పట్టణంలో నిన్నటి నుండి చలి విపరీతంగా ఉంది. ఉష్ణోగ్రత 61 డిగ్రీలనుండి 44డిగ్రీలఫారన్‌హీటుకు తగ్గింది.

నూనె మిల్లుల కనీస వేతనాల సంఘం

హైద్రాబాద్, డిసెం 26

ఆంధ్రప్రదేశ్ నూనెమిల్లుల కనీస వేతనాలసంఘం డిసెంబరు 17వ తేదీన సమావేశమై మిల్లు యజమానులకూ, కార్మికులకూ, వారిసంఘాలకు ప్రత్యేకంగా ప్రశ్నావళి జారీచేయాలని నిశ్చయించారు. దీనిద్వారా సమాచారం సేకరించినతర్వాత యితర ముఖ్యవిషయాలను ప్రజల నుండి గ్రహించటానికై సంఘసభ్యులు రాష్ట్రంలో పర్యటిస్తారు.

.....

హిందీ ప్రేమీమండలి

పామర్రు, డిసెం 26

ఇటీవల లలిత కళాసమితివారి హిందీప్రేమీమండలికి శ్రీచావలి వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతను క్రొత్త కార్యనిర్వాహక వర్గము ఎన్నుకొనబడెను.

అధ్యక్షుడు: కోగంటి దుర్గామల్లి కార్జునరావు, ఉపాధ్యక్షుడు: యన్-టి- జి- రంగమన్నారావు, కార్యదర్శి: ఘడియారం సుబ్రహ్మణ్యం, సహాయ కార్యదర్శి: అల్లపర్తి అన్నపూర్ణయ్య కోశాధికారి: మాత్రిగంగాధరశాస్త్రి. సభ్యులు: చావలి వెంకటేశ్వర్లు,మిక్కిలినేని సుబ్బారావు, అడ్డుమిల్లి సుదర్శనరావు, మాతక్కి వెంకటేశ్వరరావు, వల్లూరి శేషగిరిరావు, తమ్మా జాతిరెడ్డి.

.....

నౌకాదినోత్సవం

పామర్రు, డిసెం 26

డిసెంబరు 20వ తేదీన స్థానికోన్నత పాఠశాలలో నౌకాదినోత్సవము జరిగింది. ప్రధానోపాధ్యాయులు శ్రీ కలగర సుబ్బారావుగారు సభ కధ్యక్షత వహించారు. శ్రీయుతులు కోగంటి దుర్గామల్లి కార్జునరావు. కె- లోకేశ్వరరావు, మిక్కిలినేని సుబ్బారావుగార్లు నౌకాదినోత్సవ ప్రాశస్త్యము నుగురించి మాటలాడారు.

డిసెంబరు 21వ తేదీన శ్రీ భారతి సమితి ఆధ్వర్యమున కళాప్రపూర్ణ శ్రీ వేదము వెంకటరాయ శాస్త్రిగారి జన్మదినోత్సవము జరిగింది. సభకు శ్రీ తుర్లపాటి తిరుమలరావుగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కోగంటి దుర్గామల్లి కార్జునరావు, టి-వీ రాంజనేయులు, చాగంటి శరభ సాళ్వారుగార్లు శ్రీవెంకటరాయశాస్త్రిగారి పాండిత్య ప్రకర్షను గురించి వసంగించారు.

రేడియో

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఆదివారం, డిసెంబర్ 23

ఉ॥ 6-30 సుప్రభాత్ (రి), 6-35 కార్యక్రమవివరణ, 6-40భక్తిరంజని, 7-00 తె. వా, 7-15 మీరా ఉదయవర్: హిందూస్థానీ గాత్ర సంగీతము 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం- వా, 8-30 "అమరవాణి" సంస్కృత కార్యక్రమము (విజయవాడనుండిరిలే) 8-45 పిల్లలకు కొత్తగీతాలు (హిందీ) 9-00 పిల్లల కార్యక్రమము (హిందీ) 9-8 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ (రి), 1-0-హైదరాబాద్ బివలె 2-00 శాస్త్రీయ సంగీత్ (రి), 2-10 ఉ-వా 2-20 హైదరాబాద్ బి వలె 4-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి-

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 హైద్రాబాద్ బి వలె, 6-15 "నగరవాణి", 7-00 తె- వా, 7-15 కన్నడ మున కార్యక్రమము 7-30 హైదరాబాద్ బివలె, 8-30 ప్రస్తుత విశేషాలు (ఢిల్లీనుండి ఆంగ్లంలో రిలే) 8-45 విరామసంగీతము (రి) 8-50 "రేడియో వార్తా వాహిని" 9-00 ఆం-వా, 9-15 ఉ-వా: 9-30 హైదరాబాద్ బి వలె 10-00 మీరాఉదయవర్: హిందూస్థానీ గాత్ర సంగీతము 10-30 హైదరాబాద్ బి వలె 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైద్రాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె 8-00 అం-వా. 8-15 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

ప్రసారము 1 [తరువాయి] 9-00 బలిజేపల్లి రామకృష్ణ [ఎ-రి] 9-30 ప్రసార సమాప్తి -

30.86మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 1-00 వాద్యగోష్ఠి [మద్రాస్ నుండి రిలే] 1-30ప్రాదేశిక్ సుగమ్‌సంగీత్(ఎ-రి-)1-50 తె-వా, 2-00 బాల వినోదము పిల్లల కార్యక్రమము, రారండోయ్, బాలయాత్రా స్పెషల్: పదండి చూద్దాం- కాశీ బాల వేదికక్క మరపురాని మాలవ్యా, బాలవాణి పాటనేర్చుకోండి. పుట్టినరోజు శుభాకాంక్షలు 3-00 హిందీ ప్రశ్నలు ద్వారా తెలుగు టాకీ రేడియో సంక్షిప్త చిత్రము 4-00 వాతావరణసూచన,ప్రసార సమాప్తి-

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00హైద్రాబాద్ ఎవలె 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, యేసు చరిత్ర, కథాకాలక్షేపం ఎ. అబ్రహాం భాగవతర్ ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము యేసు చరిత్ర (తరువాయి) 7-30 "సంగీతోత్సవము" (మద్రాస్ నుండిరిలే) 8-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 భక్తిసంగీతము [ఎ.రి], 9-30 "సంగీతోత్సవము" [మద్రాస్‌నుండి రిలే] 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని, వెంకటగిరి స్వామి కీర్తనలు 7-00 తె-వా, 7-15 మంగళంపల్లి బాలమురళీకృష్ణ [ఎ.రి], 7-45సంగీతశిక్షణ [హైదరాబాద్ నుండి రిలే]. 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 "అమరవాణి" 8-45 ప్రసారసమాప్తి.

మ॥ 1-00 వాద్యగోష్ఠి [మద్రాస్ నుండి రిలే] 1-30 బడేగులాంఅలీఖాం [రి] 1-50 తె- వా, 2-0-0 బాల వినోదం పిల్లల కార్యక్రమము [హైద్రాబాద్ నుండి రిలే] 3-00 ప్రసార సమాప్తి.

8-30 "సంగీతోత్సవం["మద్రాస్ నుండిలే] 4-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సా॥ 5-50 "సంగీతోత్సవం"[మద్రాసు నుండి రిలే]. 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం7-30'సంగీతోత్సవం'[మద్రాస్ నుండిరిలే]. 8-30 [ఢిల్లీనుండి రిలే] 8-45 "సంగీతోత్సవము" [మద్రాసు నుండిరిలే] 9-00ఆం-వా, 9-15 లలిత సంగీతం (ఎ రి), 9-30 "సంగీతోత్సవము" [మద్రాస్‌నుండిరిలే,] 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

.....

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు

ఖమ్మం, డిసెం 26

ఒకేరోజున కొత్తగూడెం పౌరులు రు. 1న్నర లక్షల విలువగల నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు కొనుటకు దరఖాస్తులు పెట్టుకొన్నారు.

నాగరకర్నూలు దళిత జాతీయ సంఘం

నాగరకర్నూలు, డిసెం 25

ఈనెల 21వతేదీన నాగర కర్నూలులో శ్రీ పి. మహేంద్రనాథ్, ఎం. ఎల్. ఎ. అధ్యక్షతన నాగరకర్నూలు తాలూకా దళిత జాతీయ సంఘ కార్యవర్గం సమావేశమయి ఈదిగువ తీర్మానములను ఆమోదించినది.

ప్రభుత్వ భూములు "పట్టాలు"గా నిచ్చు విషయమును గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రత్యేకముగా రెవెన్యూ శాఖామాత్యులు 1958 సంవత్సరం జులై నెల 25వ తేదీన జారీచేయబడియున్న జి- ఓ. సంఖ్య (1406) ద్వార ప్రకటించి యున్న లావునీవిధానమును పునఃపరిశీలనజరిపి త్వరలో అంతిమనిర్ణయము ప్రకటించబడునని ఈ మధ్య శాసనసభలో తెలియపరచి నందులకు నాగర కర్నూలు తాలూకా దళిత జాతీయ సంఘము యొక్క వేటి ఈ కార్యవర్గ సమావేశము మనఃపూర్వక అభివందనలు తెలుపుతూ ఈ విధానమునకు ప్రభుత్వము అంతిమస్వరూపము కలిగించు పర్యంతరము పై కనపరచబడియున్న జి ఓను అవుదలచేసి తెలంగాణ ప్రాంతంలో ప్రభుత్వభూములు సాగుచేయుచున్న లక్షలాది హరిజనులు తదితర పేద ప్రజలను త్వరలో తెలంగాణ ప్రాంతమున జరుగబోనున్న "జమాబంది" వ్యవహారములో విధించబడు 70 రేట్ల తాఖానులనుంచి పరిరక్షించ వలసినదని మరియు ప్రభుత్వము తలపెట్టియున్న లావునీ విధానమును దిగువ ప్రకారం సవరించవలసినదని ఏకగ్రీవముగా ప్రభుత్వమును కోరుతూ తీర్మానించవైనది-

[1] హైద్రాబాద్ ప్రభుత్వ శాలములో అమలుపరచబడియున్న జి ఓ. సంఖ్య (14) తేది 8- 11- 1954 ప్రకారం 1 గాయిరాన్, 2 బంచరాయి, 3 పొరంబోకు, 4 ఖారీజు ఖాత 5 గట్ పట్టా యివ్వదగినభూములుగా పరిగణించబడును.

[2] పట్టా యివ్వదగు విస్తీర్ణము కుటుంబమునకు నొక "బేసిక్ హోల్డింగు" అని గుర్తించ బడును.

[3] హైద్రాబాదు ప్రభుత్వ సదరు జి. ఓ ను అనుసరించి ప్రభుత్వభూములు సాగుచేయుచున్న హరిజనులు తదితరభూమిహీనులగు రైతులకు 1954వ సంవత్సరము నవంబరు నెల 8వ తేదీ వరకు గుర్తించియున్న ప్రత్యేకహక్కులను 1958వ సంవత్సరము నవంబరు నెల 8వతేదీవరకు గుర్తించియున్నట్లు పరిగణించబడును. (4)లావారిసు భూములకులావునీ విధానము వర్తించును. (5) చెర్వు- కుంటలటిక్కి-భూములు నీరు లేనప్పుడు వ్యవసాయోగ్యమనుకున్నచో సంవత్సరాది శిస్తుపైనఇచ్చు అధికారము తహశీల్దారు కలిగియుండును. యిదేప్రకారం రక్షితారణ్యములో వృక్షజాల మేమియులేకున్న "ప్లాంటేషన్" వర్ధతిన శిస్తుపైచ్చు అధికారము ఆయా అసిస్టెంటు కన్జర్వేటర్ కలిగియుండును.(6) పశుమేత భూములు అనగా రక్షితారణ్యములు మరియు కౌలుదారి చట్టమును అనుసరించి ప్రభుత్వపరం కానున్న భూములని గుర్తించ బడును.

.....

సహకార పాలసప్లయి యూనియన్

కర్నూలులో గవర్నర్ సందర్శన

కర్నూలు, డిసెం 26

"కర్నూలు సహకార పాలసప్లయి యూనియన్ నుండే పాలను ప్రభుత్వ ఆసుపత్రులు, యింకా తదితర ప్రభుత్వానికి సంబంధించిన వారు తీసుకోవాలని కోరడము వాంఛనీయము కాదు. అయితే పాలు పరిశుభ్రంగా మేలురకంగా వుంటే ప్రభుత్వం ఉత్తర్వును పొందకుండనే తీసుకోవచ్చును" అని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీభీమసేన్ సచార్ స్థానిక పాలసప్లయి యూనియన్ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంలో అన్నారు.

స్థానిక పాలసప్లయి యూనియన్ అధ్యక్షులు శ్రీ సి జానకి పతిరావు నాయుడు తదితర సంఘాల అధ్యక్షులు గవర్నరుకు స్వాగతం యిచ్చారు. తదుపరి పాలనుపరిశుభ్రపరిచి దాదాపు నాలుగురోజులవరకు నిల్వచేసే యంత్రాలను గవర్నర్ సందర్శించారు. తర్వాత స్థానిక రెడ్ క్రాస్ సంఘ బాలబాలికలకు పాలను శ్రీ భీమసేన్ సచార్ త్రాగించారు. అటుపిమ్మట సహకార సంఘ ఉద్యోగస్తులతో మాట్లాడుతూ ఈ కేంద్రలాభాలను తెలుసుకొన్నారు ఈ సందర్భంలో 'సావనీర్' గవర్నరుకు సమర్పించ బడింది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రప్రథమంగా కర్నూలు, గుంటూరు పట్టణాలలో సహకార సంఘాలద్వారాపాలసప్లయి యూనియన్ కేంద్రాలను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలసబ్సిడీ రు.1, 28400 లతో కర్నూలులో నిర్మించారు-

ఈ నిల్వచేసే యంత్రాన్ని ప్రెంచి శాస్త్రజ్ఞుడు లూయిపాస్టర్ 1890లో కనిపెట్టారు.

కష్టపుదినములలో
నక్సు
స్త్రీలకు వరప్రసాదము
★
కొన్ని నక్సు ప్యాకెట్లను

పురుషులకు, స్త్రీలకు, చంటిబిడ్డలకు,
పసిపాపలకు వచ్చే
కడుపునొప్పిని
నయముచేయుటకుగాను సిద్ధముగా యుంచుకొనండి
ఇండియాలో ఒక ప్యాకెట్ వెల 20 నయాపైసలు.
తయారు చేయువారు:
హోమియోపతిక్ రిసెర్చ్ సెంటర్
తాంబరము, (చెంగల్పట్టు జిల్లా)
ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు:
జనతా ఏజన్సీస్, గన్‌ఫౌండ్రీ, 293, చర్చిరోడ్, హైదరాబాద్-1.

నేటి రాత్రి నేటి రాత్రి
ప్రేక్షకులచే అన్ని థియేటరులు క్రిక్కిరిసిపోవుచున్నవి.
ఎమ్. జి. ఎ. ప్రొడక్షన్సు
'పతిపరమేశ్వర్'

తా॥ నిరూపరాయ్, మన్‌హర్ దేశాయ్, సబితాచాటర్జి, మహేష్.
దర్శకత్వం: మనూదేశాయ్. సంగీతం: అవినాష్ వ్యాస్.
చిత్రా సికింద్రాబాద్ అశోక్ హైద్రాబాద్.
నేడు 3 ఆటలు:- 3-30, 6-30 మరియు 9-30 గం॥
జగత్ పిక్చర్స్ విడుదల

నాణ్యమైన 4 వ సంయుక్తవారము.

జయంతి పిక్చర్సు వారి
పెళ్లినాటి ప్రమాణాలు
నటవర్గము:- నాగేశ్వరరావు, జమున, రంగారావు, రాజసులోచన, ఆర్. నాగేశ్వరరావు.
దీపక్ మహల్ హైద్రాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్.
రాజరాజేశ్వరి - వరంగల్.
నేడు 3 ఆటలు: 2-15, 6-00 మరియు 9-30 గం॥
(Cima) నవయుగ రిలీజ్.

మన
అనుభూతులకు
అనుగుణంగా

రంగును చూసి మిల మిలా మెరసిపోయే కన్నులకు మహా పర్వం!

పారంపరిక సాహచర్యంవలన చేనేత కళాకారులు సాధించుకొనిన అపూర్వ వర్ణ సమ్మేళనం వారి సృష్టిలో రూపుదాల్చింది. ఋతువులకు, అనుభూతులకు, మరి మన భావనలకు అది ఎంత సన్నిహితంగా, అనుగుణంగా ఉన్నదీ చూస్తే మనం ముగ్ధులవుతాం.

ఏ సమయమైనా, ఏలాంటి సందర్భమైనా మనం ఆనందంతో దరించగలిగేట్లుగా వర్ణమూ, రీతీ అద్వితీయంగా మేళవింపబడిన

చేనేత
వస్త్రాలు

మన సంస్కృతీ చిహ్నం - మనకు గర్వకారణం

ఆల్ ఇండియా హాండ్‌లూమ్ బోర్డు

షాహి-బాగ్ భవనం, విటెల్ రోడ్, బొంబాయి

ALL INDIA HANDLOOM BOARD

DA-58/343

వసంతైన 16 వ సంయుక్త వారము.

కుటుంబముల ఆనందపరచుచున్న అత్యుత్తమ చిత్రము.

సంగీతా వారి

ఇంటి గుట్టు

తా॥ సావిత్రి, ఎన్. టి. రామారావు, రేలంగి, గుమ్మడి, రాజసులోచన, ఆర్. నాగేశ్వరరావు, పుష్పవల్లి, సూర్యకాంతం,

రహత్ మహల్ & రీగల్

ముషీరాబాద్. హైదరాబాద్.

నేడు 8 ఆటలు: 2-45, 6-0 మరియు 9-30 గం॥

8 వ వారం: మార్కండేయ - వరంగల్.

2 వ వారము: సుందర్ - ఖమ్మం.

నాగేశ్వర్-కొత్తగూడెం. 8 వ వారము; రాధాకృష్ణ-మహబూబ్‌నగర్

(Trupix) సమియా విడుదల.

హైదరాబాదుకు రాక

మరియొక పర్యాయము
మీ బాధా నివారణకొఱకు
సంప్రదించండి.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత దివ్యౌషధము

"నవరత్నకల్ప"

కనిపెట్టిన వారు

హైదరాబాదు (తిరుగుప్రయాణంలో) నందు ప్రతి నెల 27 వ తేదీన సా॥ 4-0 నుండి 7-30 వరకు.

28 తేది ఉ॥ 7-30 నుండి మధ్యాహ్నం 12-30 వరకు.

తాజ్‌మహల్ హోటల్
కింగ్‌కోఠిరోడ్.
(ఫోన్: 5591) నందు

కలిసి సలహా పొందవచ్చును. కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు.

గుండెజబ్బు, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, లుకోడర్మా, బోదకాళ్లు, ఉబ్బసము, మొలలు, అతిమరువు, హిస్టీరియ, అతిమూత్ర వ్యాధి, మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు

"నవరత్నకల్ప" వాడండి.

Navaratna Kalpa
Pharmacy
Julundur City (India)

వెంటనే కొనండి

అందమైన కాశ్మీర్ షావల్
మరియు
5 ఫౌన్‌టెన్ కలములు

రు. 8/- మాత్రమే లభించును.

కేటలాగులకు నేడే వ్రాయండి:

Kashmir Silk House,
(G.P)
35, Hamam Street,
BOMBAY-1.

స్థానికవార్తలు

భగవాన్ శ్రీరమణ మహర్షి 79వ జయంత్యుత్సవం 28వ తేదీన సికింద్రాబాదులోని గుజరాతీ హైస్కూలు (తీరా)లో జరుగుతుంది.

శ్రీ నల్లగొండ రామచంద్రరావు 27వ తేదీమధ్యాహ్నం సెంట్రల్ బ్యాంకు ఆవరణలో యోగాసన ప్రదర్శన కావిస్తారు.

ఆంధ్రప్రదేశ్‌లో యీ సంవత్సరం అక్టోబరు 31 నాటికి రిజిస్టరయిన చేనేతమగ్గాలు 398483లు ఉన్నాయి.

యూనివర్సిటీ వర్కర్లు తమ డిమాండ్లను ఆమోదించనందుకు నిరసన సూచకంగా 27 వ తేదీనుండి అశేష పణ బ్యాడ్జీలను ధరిస్తారు.

"పంచాయత్" ఫిలిం సంగీత దర్శకుడు ఇక్బాల్ ఖురేషీకి కార్మిక నాయకుడు శ్రీ జి. వెంకటస్వామి (ఎం-ఎల్-ఏ) అల్పాహార విందు జరిపారు.

.....

కార్మికమంత్రికి శ్రీపి. వాసుదేవ్ మెమోరాండం

హైదరాబాద్, డిసెం 26

ఆంధ్ర-తెలంగాణ షాప్స్ - ఎస్టాబ్లిష్‌మెంట్ల చట్టాన్ని సమీకరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ షాపు ఎంప్లాయీల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వాసుదేవ్ ఒక మెమోరాండాన్ని కార్మికమంత్రి శ్రీడి. సంజీవయ్యకు అందజేశారు.

జహీర్ అహ్మద్

హైదరాబాద్, డిసెం 26

ఐక్యరాజ్యసమితి బ్యూరో సాంఘిక వ్యవహారాల డైరెక్టరు జహీర్ అహ్మద్‌కు భూసంస్కరణలు - సహకార సంఘాల శాఖకూడా అప్పగించారు. జహీరహ్మద్ ప్రస్తుతం ఐరోపాలో సమితి సమావేశాలకు హాజరవుతున్నారు. ఆయన ఫిబ్రవరి 2వ హైదరాబాదు వచ్చి మూడు వారాలుండగలరని తెలుస్తున్నది.

మంగలంలోంచి మంటలో పడుతున్న పరిస్థితి

కేరళనుగూర్చి జనసంఘ కార్యవర్గానికి నివేదిక

బెంగుళూరు, డిసెం 26

"కేరళ ప్రజల పరిస్థితి మంగలంలో నుండి మంటలోపడుతున్నట్లుంది. గత 20 నెలలుగా కేరళలో కమ్యూనిస్టు పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ వారి వాగ్దానాలొక్కటైనా తీర్చబడలేదు" అని భారతీయ జనసంఘ కేరళ యూనిట్ కార్యదర్శి ఇక్కడ జరుగుతున్న జనసంఘ కార్యవర్గ సమావేశానికి ఒక నివేదికలో తెలియబరిచారు.

వాగ్దానాలు అమలుపరచక పోవడము అటుంచి కేరళలో కార్మిక ప్రయోజనాలకు విరుద్ధంగా కేరళ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు ఈనివేదికలో ఉంది.

వరంగల్లులో కేంద్ర సాంకేతిక, ఇంజినీరింగు కళాశాల

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 26

కేంద్ర ఇంజినీరింగు కళాశాలలు, పోలీటెక్నిక్‌ల స్థాపన పథకం ప్రభుత్వ పరిశీలనలో వున్నది. వరంగల్లులో ఇంజినీరింగ్ కళాశాల స్థాపన విషయం కూడా పై పథకంలో చేరివున్నది. వరంగల్లులో నెలకొల్పతలపెట్టిన ఇంజినీరింగు కళాశాల 1959-60 వ విద్యా సంవత్సరంలో పనిచేయడము ప్రారంభం కాగలదని ఆశిస్తున్నాము. సాలీనా 250 మంది విద్యార్థులు ఆ కళాశాలలో విద్యాభ్యాసం చేయవచ్చును. కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ నిన్న రాజ్యసభలో శ్రీ వి. ప్రసాదరావు ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో పైసమాచారాన్ని వెల్లడించారు.

.....

హైదరాబాదుపై మద్రాసువిజయం

జాతీయ బాల్ బ్యాడ్ మింటన్ ఛాంపియన్‌షిపు పోటీ

తిరువేంద్రం, డిసెం 25

నిరుటి విజేతలు హైదరాబాద్ జట్టును వాల్గవ జాతీయబాల్ బ్యాడ్ మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలో నేడు మద్రాసుజట్టు ఓడించినది.

ఆంధ్రజట్టు భారత పోర్టు ట్రస్టుల జట్టును ఓడించినది

అన్ని ప్రాంతీయ భాషలకూ ప్రాధాన్యం

రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని గూర్చి ముఖ్యమంత్రి వివరణ

కర్నూలు, డిసెంబరు 26

"ఆంధ్రప్రదేశ్‌లో అన్ని ప్రాంతీయ భాషలకు ప్రాధాన్యముయివ్వాలనే ఉద్దేశంతోనే హైదరాబాదులో తమిళ సోదరులకు విద్యాసౌకర్యాలు కలుగజేశాము. అలాగే ఉర్దూకూడా ప్రాంతీయ భాషగా గుర్తించబడినది"ని మొన్న స్థానిక అదబిస్థాన్ వారు ఏర్పాటుచేసిన అఖిలభారత ఉర్దూ కవి సమ్మేళనమునకు అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి వక్కాణించారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఆత్మకూరు ఉపఎన్నిక సందర్భంగా ఆ నియోజక వర్గంలో పర్యటనచేసి కర్నూలు పట్టణానికి మొన్న మధ్యాహ్నం వచ్చారు. అదబిస్థాన్ సంఘం, అఖిలభారత ఉర్దూ కవిసమ్మేళన ఆహ్వాన సంఘంవారు యింకా తదితరులు ఘనమైనస్వాగతమిచ్చారు. మహాసభ కోల్స్ హైస్కూలు భవనంలో జరిగింది.

"ఉర్దూ భాషకు మన జాతీయ హిందీ భాషకు ఎంతో దగ్గర సంబంధము వున్నదంటూ ముఖ్యమంత్రి మనకు ఈ నాడు హిందీ, ఉర్దూ, తమిళం, కన్నడం భాషలను ఎంతో కొంత మాట్లాడగల శక్తివున్నదనీ అయితే దక్షిణంవారికి ఉత్తర దేశ భాషలుగాని, ఉత్తరంవారికి దక్షిణ దేశభాష కానిరాదనీఅందు కే కర్నూలులోగాని, హైదరాబాదులోగాని మరే ప్రాంతంలోగాని ఉర్దూ భాషను అభ్యసించాలని అభిప్రాయంకలవారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలిపిన వెంటనే అందుకవసరమైన పాఠశాలల ఏర్పాట్లకు వారు మంజూరు చేయగలరనీ అన్నారు.

ముస్లిం సోదరులు కేవలం ఉర్దూ భాషనే అభ్యసించి వ్యవహారిక భాష తెలుగును మాట్లాడకపోతే చాలా యిబ్బందులుకలుగుతాయనీ ఈనాడు శాసనమండలి ప్రతిపక్ష సభ్యులు శ్రీ కుక్కుం మొహియొద్దీన్ తెలుగులో అడిగినామాట్లాడినా అర్థంచేసుకుంటున్నారనీ ఆయన ప్రస్తావించారు.

తత్వాత్వేషియులు మక్కు మొహియొద్దీన్ (ఎం. ఎల్. సి) ప్రొఫెసర్ హాయన్ ఖాన్ షర్వాని, అబ్దుల్ ఖాదిర్ సర్వీరి, మవులాలి హాబిబుర్ రహిమాన్, యింకా తదితరులు మాట్లాడారు.

"జాతీయ భాష హిందీకి ఉర్దూకూ ఎక్కువ బేధాలులేవు కాబట్టి ఉర్దూ భాషకు ప్రత్యేక అవసరాలను కొంక జాతీయ భాషకు తోడ్పడాలం" ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ యీ అఖిలభారత "ముషాయిరా"లోమాట్లాడుతూఅన్నారు

ఈ సమ్మేళనమునకు శ్రీ షకీల్ బదాయూనీగారు అధ్యక్షత వహించారు.

రవాణా సహకార సంఘాల స్థాపన

నమూనా పథకం అమలుకు ఆలోచన

న్యూఢిల్లీ, డిసెం 26

రవాణా సహకార సంఘాలను నెలకొల్పడానికి భారత ప్రభుత్వం ఒక నమూనా పథకాన్ని రూపొందించారు. మొదట్లో బొంబాయి, మద్రాసు, పశ్చిమ బెంగాలు, కేరళ, ఢిల్లీలలో ఒక్కొక్క సంఘాన్ని నెలకొల్పనున్నారు. ఎక్కువ మోటారు బండ్లను రవాణాకుపయోగించడం, విద్యావంతులైన నిరుద్యోగులలో ఎక్కువ మందికి ఉద్యోగాలు కల్పించడం యీ పథకం లక్ష్యం.

ఈ సహకార సంఘాలు రాష్ట్ర ప్రభుత్వాల అదుపులోవున్నా భారత ప్రభుత్వం యీ సంఘాలకు ఋణాల రూపంలో ధన సహాయం చేస్తారు. వీటి సభ్యుల శిక్షణతుఅయ్యే ఖర్చునుకూడ కేంద్ర ప్రభుత్వం భరిస్తారు. ఈ సంఘాలలో సభ్యత్వం డ్రైవర్లు, మెకానిక్కులు బుక్కింగు క్లర్కులు, డిపో మేనేజర్లవంటి కార్మికులకు మాత్రం పరిమితమై వుంటుంది ఒక మోటారు బండికి అయిదుగురు పనివారు కావాలన్న ప్రాతిపదికపై ఒక్కొక్క సహకార సంఘంలో 5 మంది సభ్యులుంటారు. ప్రతి సభ్యుడు సంఘానికి పెట్టుబడి క్రింద 1000 రూ॥ లు యివ్వాలి.

ఢిల్లీలో బక్షి అస్వస్థత

న్యూఢిల్లీ, డిసెం 26

కాశ్మీర్ ప్రధాని బక్షి గులాం మహ్మద్ కంటిజబ్బు కారణంగా ఢిల్లీలో అస్వస్థులుగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యస్థితి బాగుపడుతున్నదనీ రెండు మూడు రోజుల్లో శ్రీనగరు వెళ్లగలరనీ తెలుస్తున్నది. ప్రధాని నెహ్రూ, రక్షణమంత్రి కృష్ణమేనన్ నిన్న వాయనను చూశారు. అలహాబాదు విశ్వవిద్యాలయం 70వ వార్షికోత్సవంలో ప్రసంగించాల్సిఉన్న బక్షి తన కార్యక్రమాన్ని రద్దుచేసుకున్నారు

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

దారుష్షఫాలోని కార్పొరేషన్ హాలులో 19-8 డిసెంబర్ 29 వ తేదీ సాయంత్రం 4-30 గంటలకు జరగనున్న హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మాసవారీ సమావేశంలో యీ క్రింది అంశాలు పరిశీలించబడును.

11. కౌన్సిలర్ల పర్యాణభత్యాన్ని హెచ్చించాలనే కౌన్సిలర్ శ్రీ మక్బూల్ అహ్మద్ జామై ప్రతిపాదన.

12. భారత రోడ్సు కాంగ్రెసు ప్రతినిధులకు పౌరసన్మానంచేసి విందు జరపాలనే కౌన్సిలర్ శ్రీ వి. వేదాగిరిరావు ప్రతిపాదన.

13. మూసీనది మధ్యలోని భూమిపై సేద్యాన్ని విరమింపజేయాలనే శ్రీ రామారావు డోకె తీర్మానం.

బి. ఆర్. కపూర్
మునిసిపల్ కార్యదర్శి.

1956, ఇండియన్ కంపెనీలచట్టము మరియు ఈస్టుకోస్టు ట్రాన్స్‌పోర్ట్ మరియు షిప్పింగ్ కంపెని (ప్రయివేట్) లిమిటెడ్ (లిక్విడేషనులు) విషయములలో

అప్పుకపు నోటీసు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టుజూడికేచర్ ఉత్తరువు ననుసరించి 1956 ఒ. పి. నెం. 11 లో 1957 యొక్క దరఖాస్తు నెంబర్లు 16, 19, 20 మరియు 58 లో చూపినప్రకారము, ఈస్టుకోస్టు ట్రాన్స్‌పోర్టు కంపెనీ (ప్రయివేట్) లిమిటెడ్ (లిక్విడేషనులోనిది) యొక్క ఆస్తి మరియు అప్పులు మరియు పై కంపెనీయొక్క లాభసాటి అయినటువంటి ఆస్తి మరియు మూసివేయబడుచున్న సంస్థతోసహా పూర్తి ఆస్తి కంపెనీ యొక్క రిజిష్టర్డు కార్యాలయం బందర్‌పోర్ట్ మచిలీపట్నం, కృష్ణాజిల్లా యందు 1959 జనవరి 24 తేది ఉ॥ 11-0 గం॥ నుండి సాయంత్రం 4-0 గం॥ వరకు దిగువసంతకము చేసినవారిచే బహిరంగవేలమున విక్రయించబడును.

6 గోదాములు, 2 సిమెంట్ ప్లాట్‌ఫారములు, విడిప్లాట్లు, ఒక స్టీమ్‌లాంచి, పెద్దమొత్తములోగల టింబరు, మిషనరీ మరియు విడిభాగములు, ఫర్నిచర్, ఇనుపవస్తువులు, 23 బోట్లు (మెసర్స్: జల్లురామారావు & కంపెని, వారికి 1959 మార్చి 29 తేదీవరకు తాకట్టులో వున్నవి) మున్నగునవి పైన పేర్కొనబడిన ఆస్తిలో చేరియున్నవి.

పై కంపెనీ, దానిఆస్తులు మరియు టైటిల్ డాక్యుమెంట్లను కంపెనీ రిజిష్టర్డు కార్యాలయము మచిలీపట్నంవద్ద కంపెనీ పనిచేయు రోజులలో ఆఫీసువేళలందు తనిఖీ చేసుకోవచ్చును.

కొనదలచినవారు అప్పుకపు నిబంధనలు షరతులు మరియు కంపెనీ యొక్క అప్పులు, ఆస్తులగురించిన పూర్తి వివరములను పైన చెప్పబడిన ఆఫీసునుండి పొందవచ్చును

వి. ఎస్. అశోక
కె. వెంకటేశ్వరరావు,

3-6-465, హార్డికర్ బాగ్
హైదరాబాద్
19-12-1958

అడ్వొకేట్లు మరియు జాయింట్ ఆక్షనీర్లు

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రేక్షకులు పత్రికలు అద్భుతంగా పొగడుచున్నవి.

భావ్యమైన పాటలు, మహత్తరమైన కథావస్తువుతో కుటుంబముల ఆకర్షించు గాథ.

తస్వీరిస్తాన్ వారి

* పంచాయత్ *

తా॥ పండరీబాయి, శ్యామ, రాజ్‌కుమార్, జబీన్, నజీర్ హుసేన్, కన్హయలాల్, కుల్‌దీప్ కౌర్, అమర్ బాబు, దేశి ఇరాని, నూతన నటుడు మనోజ్.

సంగీతం: ఎక్బాల్ ఖురేషి (హైద్రాబాద్) దర్శకత్వం: లేఖ్‌రాజ్ భక్రి.

దిల్ షాద్ - హైద్రాబాద్ మినర్వా - సికింద్రాబాద్

నేడు 8 ఆటలు: 8-30, 6-30 మరియు 9-30 గం॥

దిల్ షాద్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

మిక్కిలి అందమైన ర్యాక్ "ఎన్" రోల్ డ్యాన్సునుమాచి ఆనందించండి.

నటరాజ ప్రొడక్షన్సు

మిస్టర్ కార్టూన్ (ఎం.ఏ.)

తా॥ శ్యామ, రాజ్ మెహర, షీలావాజ్, మినోముంతాజ్, కుమ్‌కుమ్.

సంయుక్త ప్రారంభము:

ప్యాలెస్ హైద్రాబాద్.

నేడు మరియు రేపు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

కమల్ అజంతా

హైద్రాబాదు. సికింద్రాబాదు.

నేడు మరియు రేపు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

సెలక్టు పిక్చర్స్ సర్క్యూట్ విడుదల.

(Trupix)

నేటి రాత్రి నేటి రాత్రి

కుటుంబముల వారు ఏకగ్రీవముగా పొగడుచున్న మహోజ్వల పౌరాణిక చిత్రము.



భాస్కర్ ప్రొడక్షన్సు

పార్వతీకల్యాణం

నటీనటులు :- * కృష్ణకుమారి, * బాలయ్య, * గుమ్మడి, * రాగిణి, నాగయ్య, * సంధ్య, * రమణారెడ్డి

దర్శకత్వం: భాస్కర్ రావు సంగీతం: ఘంటసాల. కెమెరా: కమల్ ఘోష్.

సాగర్ హైద్రాబాద్. & రాజేశ్వరి సికింద్రాబాద్.

నేడు 8 ఆటలు, 2-30, 6-00 మరియు 9-30 గం.

తదుపరి మార్పు: మార్కండేయ - వరంగల్.

(చమ్రియారిలీజ్)

(Trupix)

Edtied Printedand Published by N. NarothamReddy M.A. for the Golkonda Publication Ltd at the Golkonda PressHyderabad A P